teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 200 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 16 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 పాయింట్లకుపైగా నమోదు

ఢిల్లీ ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆందోళన

కఠిన చర్యలకు పూనుకున్న ఢిల్లీ ప్రభుత్వం



.. వివరాలు 7లో

## రీల్స్ చేసే వారిపై ఉక్కు పాదం

### ఇకపై రైల్వే ప్రాంగణాల్లో రీల్స్ చేసే వారిపై కఠిన చర్యలు

### ఇండియన్ రైల్వే బోర్డు నిర్ణయం



న్యూ ఢిల్లీ, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రీల్స్ చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. ఇకపై రైల్వే ప్రాంగణాల్లో రీల్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోనుంది. సోషల్ మీడియా పిచ్చి లో కొందరు ప్రాణాలను సైతం లెక్క చెయ్యట్లేదు. ఫేమస్


మిగతా 2 లో

## కల్తీ ఆహారంతో హైదరాబాద్ బిర్యానీ బ్రాండ్‌కు దెబ్బ



### తాజాగా, వెలుగులోకి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సర్వే

### ఆహార నాణ్యతపై వైద్య ఆరోగ్యశాఖ సీరియస్



హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతపై నిరంతరం నిఘా పెట్టేందుకు ఇకపై జనాభా ప్రాతిపదికన కాకుండా తెలంగాణలో ఉన్న హోటళ్ల సంఖ్య ఆధారంగా ఆహార తనిఖీ అధికారుల(ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు)ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. దీనిపై

మిగతా 2 లో

కల్తీ ఆహారంతో హైదరాబాద్ బిర్యానీ బ్రాండ్ దెబ్బతిన్నది. తాజాగా, వెలుగులోకి వచ్చిన నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సర్వే భాగ్యనగరంలో ఫుడ్స్ సేఫ్టీపై ఆందోళన కలిగిస్తోంది. ఈ సర్వేలో ఫుడ్ క్వాలిటీ విషయంలో హైదరాబాద్ చివరిగా నిలిచింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) 19 ప్రధాన నగరాల్లో సర్వే నిర్వహించింది. అందులో కల్తీ ఆహారంలో టాప్ ప్లేస్‌లో హైదరాబాద్ నిలిచింది. గడిచిన రెండు నెలల వ్యవధిలో 84 శాతం ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైన రాష్ట్రంగా భాగ్యనగరం అప్రతిష్టను మూటగట్టుకుంది. 62శాతం హొటల్స్, గడువుతీరిన పాడైపోయిన కుళ్ళిన ఆహారాన్ని కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది. బిర్యానీ శాంపిల్స్‌లో ప్రమాదకరమైన కలర్స్ వాడుతున్నట్లు ఎన్‌సీఆర్‌బీ నిర్వహించిన సర్వేలో తేలింది.

## స్వయం సహాయక సంఘాలకు మంత్రి సీతక్క గుడ్‌న్యూస్

### సంఘాల్లోని మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు

### రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)



తెలంగాణ బ్యూరో, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): స్వయం సహాయక సంఘాలకు మంత్రి సీతక్క గుడ్‌న్యూస్ చెప్పారు. సంఘాల్లోని మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్‌హెచ్‌జీలకు వెయ్యి మేగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

మిగతా 2 లో



## వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్

మిగతా 2 లో

## ఆదివాసీ మహిళకు అత్యున్నత గౌరవం ఇచ్చింది మా ప్రభుత్వం

### ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టం : ప్రధాని నరేంద్ర మోదీ వాఖ్యలు



న్యూ ఢిల్లీ, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ముర్ము పేరును ప్రతిపాదించగానే ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చిన విషయాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనులను ప్రారంభించిన ఘనత ద్రౌపది ముర్మదేనని ఆయన కొనియాడారు. ఆదివాసీల

మిగతా 2 లో



## ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు

### కేసీఆర్ తరహాలోనే రేవంత్ పాలనా..

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెబుతూ ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తరహాలోనే రేవంత్ పాలన కూడా సాగుతోందని అవే అబద్ధాలు, అరాచకాలు

మిగతా 2 లో

## టెక్నికల్ ప్రాబ్లమ్ వలన కొంత మందికి రుణ మాఫీ కాలే..

### రుణమాఫీ కాని రైతులకు డిసెంబర్‌లోగా పూర్తి

### రైతులెవరూ అధైర్య పడవద్దు

### రూ.2 లక్షల రుణమాఫీపై మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రూ.2 లక్షల రైతు రుణమాఫీపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, అయితే, టెక్నికల్ ప్రాబ్లమ్ వలన అక్కడక్కడ కొంత మందికి మాఫీ జరగలేదన్నారు. రుణమాఫీ

మిగతా 2 లో

## ఓయూ హొటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పరీక్షల తేదీ ఖరారు

### కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటన

హైదరాబాద్ ఓయూ, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హొటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్‌ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది

మిగతా 2 లో



## జైల్లో ఉన్న 16 మందితో కేటీఆర్ ములాఖత్

### కేసులు పెట్టడానికి మించి ఏం చేయలేరు

సంగారెడ్డి జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): లగచర్లలో జరిగిన దానికి మసిపూసి మారేడు కాయ చేశారని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. లగచర్ల కేసులో అరెస్ట్ అయ్యి సంగారెడ్డి సెంట్రల్

## లోక్ మంథన్ వేడుకలకు సర్వం సిద్ధం

### దేశంలోనే అతిపెద్ద కల్చరల్ ఫెస్టివల్

### శిల్పారామంలో ఈ నెల 21 నుంచి 24 వరకు కొనసాగింపు




## డిసెంబర్ 21వ తేదీన నిరుద్యోగుల కృతజ్ఞతల సభ

### ప్రభుత్వానికి విద్యార్థులు, నిరుద్యోగులు అండగా ఉండాలి



హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలనకు మద్దతుగా డిసెంబర్ 21వ తేదీన నిరుద్యోగుల కృతజ్ఞతల సభను ఏర్పాటు చేయబోతున్నట్లు పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. వేలాది

మిగతా 2 లో

# కల్తీ ఆహారంతో హైదరాబాద్ బిర్యానీ బ్రాండ్‌కు దెబ్బ

**మొదటి పేజీ తరువాయి**

ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని హోటళ్లు ఉన్నాయన్నదానిపై వైద్య ఆరోగ్యశాఖ ఆరా తీస్తోంది. హోటళ్ల సంఖ్య లెక్కతేలిన తర్వాత.. ఎన్ని హోటళ్లకు ఒక ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలన్నవిషయంపై నిర్ణయానికి రానున్నారు. దీనిపై ఒక కమిటీని వేసే యోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎన్ఆర్ఏఐ) లెక్కల ప్రకారం ఈ ఏడాది జూన్ చివరికి హైదరాబాద్‌లో 74,807 రెస్టారెంట్లు ఉన్నాయి.

**భారీ స్థాయిలో ఫుడ్ బిజినెస్**

ఇవి కాకుండా తగిన అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన హోటళ్లు, రెస్టారెంట్లు వేల సంఖ్యలో ఉంటాయి. ఏటా ఈ హోటళ్ల ద్వారా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది. ఇంత భారీ స్థాయిలో ఫుడ్ బిజినెస్ జరుగుతున్నప్పటికీ హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించే విషయంలో రాష్ట్ర అధికార యంత్రాంగం బాగా వెనుకబడింది. మానవ వనరుల కొరత కారణంగా పర్యవేక్షణ అసలే ఉండటం లేదు. హైదరాబాద్‌లో 74 వేల రెస్టారెంట్లు ఉంటే కేవలం 23 మందే ఫుడ్ ఇన్‌స్పెక్టర్లున్నారు. అంటే ప్రతీ 3,552 రెస్టారెంట్లకు ఒక ఆహార తనిఖీ అధికారి ఉన్నారన్నమాట. దీన్ని బట్టి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల కొరత ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓ అధికారి సెలవు రోజులు మినహాయించి, రోజుకు 10 చొప్పున హోటళ్లు తనిఖీ



చేసినా కూడా ఒక ఏడాదిలో అన్ని హోటళ్లను తనిఖీ చేయడం అసాధ్యం. కాగా, ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని చాలా హోటళ్లలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించగా దాదాపు అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు ఆహార నాణ్యతను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తేలింది.



# రీల్స్ చేసే వారిపై ఉక్కుపాదం




**మొదటి పేజీ తరువాయి**

అవ్వడం కోసం ప్రమాదకరమైన ఫీట్లు చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో రైల్వే ట్రాకులపై ఇటువంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని కట్టడి చేసేందుకు భారత రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. రైల్వే ప్రాంగణాలు, కోచ్ లలో రీల్స్ లో%అ% నటిస్తూ రైల్వే ప్రయాణికులకు ఇబ్బంది కలిగేంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అటువంటి వారిని గుర్తించి, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్ని రైల్వే జోన్ల కు సూచించింది. రైల్వే ట్రాకులపై, కదుతున్న రైళ్లలో ప్రమాదకర ఫీట్లు చేస్తూ వీడియోలు తీసే వారిపై కేసులు పెట్టాలని రైల్వే బోర్డు ఆదేశాలు ఇచ్చింది.

# జైల్లో ఉన్న 16 మందితో కేటీఆర్ ములాఖత్

**మొదటి పేజీ తరువాయి**

జైల్లో ఉన్న 16 మందితో కేటీఆర్ ములాఖత్ అయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన చేతకాని తనాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రదర్శిస్తున్నారు. కేసులు పెడతామని ఎవరు బెదిరించినా భయపడొద్దు. కేసులు పెట్టడానికి మించి ఏం చేయలేరు. లగచర్లలో దాడి అనంతరం పోలీసులు కాంగ్రెస్ శ్రేణుల్ని వదిలేశారు. బీఆర్ఎస్ శ్రేణుల్ని అరెస్ట్ చేశారు. థర్డ్ డిగ్రీలు పెట్టి చిత్రహింసలు పెట్టారు. మేజిస్ట్రేట్ ముందు ఈ విషయం చెబితే ఇంట్లో వాళ్ళని కొడుతామని బెదిరించారు. కొడంగల్ ఎస్సై, సీఐ వందల మంది పోలీసులు, ప్రైవేట్ వ్యక్తులు అసభ్య పదజాలంతో మాట్లాడుతూ దాడి చేశారు. సీఎం రేవంత్ పదవి ఐదేళ్లే. మీ ఢిల్లీ వాళ్ళకి కోపం వస్తే రేపో మాపో పదవి పోతుంది. మేం అధికారంలో వచ్చాక నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు. జైల్లో వేసిన కుటుంబాల ఉసురు తగులుతుంది. బాధితులకు అండగా బీఆర్ఎస్ ఉంటుంది. తిరుపతి రెడ్డి బెదిరింపులకు ఎవరు భయపడరు. అవసరం అయితే సుప్రీం కోర్టుకి వెళతాం. పిల్లలు కలెక్టర్‌ని కొట్టారు అని కేసులు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫార్మా సిటీ పేరుతో జరుగుతున్న ఆందోళనలకు మా పార్టీ అండగా ఉంటుంది'అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానం

**మొదటి పేజీ తరువాయి**

ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం



రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం. వడ్లు ఆరపోసిన దగ్గర రైతులు ఆందోళన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు ఉండొచ్చు. రాష్ట్రంలో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఉండొచ్చు. మీ ఆధిపత్య పోరు కోసం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయొద్దు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండి కృత్రిమ ఆందోళనతో శునకానందం పొందడం సరికాదు. సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తాం. రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలు మానుకోవాలి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు మంత్రి సీతక్క గుడ్‌న్యూస్



**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. మంత్రి ఆదేశాలతో ఇంధన కార్యదర్శికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కార్యదర్శి లోకేష్ కుమార్ ప్రతిపాదనలు పంపారు. మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వెయ్యి మేగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లను కేటాయించాలని కోరినట్లు తెలిపారు. మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు కేటాయిస్తే అనువైన భూములను గుర్తించి మహిళా సంఘాలకు లేదా సమాఖ్యలకు లీజుకు భూములను ఇప్పిస్తామని వెల్లడించారు. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను కేటాయించడం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి దోహదపడతాయని మంత్రి తెలిపారు. ఒక్క మేగా వాట్ ప్లాంట్ కి రూ. మూడు కోట్ల వ్యయం సమకూరుతుంది. 10 శాతం మహిళా సంఘాలు కాంట్రిబ్యూట్ చేస్తే 90 శాతం బ్యాంకు ద్వారా లోన్లు మంజూరవుతాయి. ఇంధన శాఖ అనుమతులిస్తే వారంలోపు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఇన్స్టాలేషన్ పూర్తి చేస్తాం. ఒక్క మేగా వాట్ ఉత్పత్తిపై ఏడాదికి రూ.30 లక్షల ఆదాయం వస్తుందని అంచనా. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి స్కీంను ప్రారంభించింది. ప్రజా ప్రభుత్వం. మంత్రి సీతక్క చొరవతో మహిళా సంఘాల కోసం 17 వ్యాపారాలు గుర్తించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కుట్టుపని, మహిళా శక్తి క్యాంటిన్లతో పాటు పలు రకాల వ్యాపారాల్లోకి మహిళా సంఘాలు పనిచేస్తున్నాయి. బ్యాంక్ లింకేజ్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇస్తూ మహిళా సంఘాలను ప్రోత్సహిస్తోంది ప్రభుత్వం. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నాం. అని సీతక్క తెలిపారు.

# లోక్ మంథన్ వేడుకలకు సర్వం సిద్ధం

హైదరాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రెండేళ్లకోసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'లోక్ మంథన్' వేడుకలకు సర్వం సిద్ధమైంది. భారతీయ జానపద సాంస్కృతిక ఉత్సవాలను ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ప్రముఖులు, సుమారు 2 వేల మందికి పైగా జానపద కళాకారులు తరలి రానున్నారు. ఇప్పటికే ప్రీ లోక్ మంథన్ పేరిట అవగాహన సదస్సులను, ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. దేశంలో విశిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అమలులో ఉండేదని, విదేశీయుల దండయాత్రల కారణంగా గ్రామీణ ప్రజలకంటే పట్టణవాసులు ఉన్నతులుగా భావించే వివక్ష ఏర్పడిందని, ఈ నేపథ్యంలో గ్రామీణ విజ్ఞానం నిర్లక్ష్యానికి గురైందని లోక్ మంథన్ నిర్వాహకులు భావిస్తారు. అందుకే ప్రకృతి జానపదుల గొప్పతనాన్ని లోకానికి చాటిచెప్పే లక్ష్యంతోనే లోక్ మంథన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జానపదుల విశ్వాసాలు, జీవన విధానం, దృక్పథం, వేల ఏళ్లుగా సమాజాన్ని ఏలిన వ్యవస్థల వివరాలను వెలికి తీసుకురావాలనేదే లోక్‌మంథన్ ఉద్దేశం. ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో ఈ లోక్‌మంథన్ వేడుకలు ఇప్పటి వరకు రాంచీ, భోపాల్, గువాహటి, తదితర నగరాల్లో ఘనంగా జరిగాయి. భాగ్యనగరం వేదికగా

ఈ బృహత్తర కార్యక్రమానికి హైదరాబాద్ నగరం వేదిక కానుంది. సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, ఆహారం, ఆరోగ్యం, ఆధ్యాత్మికత తదితర అంశాలపై సమాలోచనల సమాహారమే లోక్‌మంథన్. అర్మేనియా, లూథియానా వంటి దేశాల మూల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పలు కళా ప్రదర్శనలు, సమాలోచనలు చేసేందుకు వేలాది మంది తరలిరానున్నారు. బాలి నుంచి పద్మశ్రీ గ్రహీత వాయన్ దిబియా తన బృందంతో కలిసి రామాయణ ఇతిహాసం ప్రదర్శించనున్నారు.

# ఆదివాసీ మహిళకు అత్యున్నత గౌరవం ఇచ్చింది మా ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి**

కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని మోదీ చెప్పారు. బీహార్ లో నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన ప్రధాని ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, వారి అభివృద్ధికి కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆదివాసీలు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామని అన్నారు. ఆదివాసీ యువత క్రీడల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని ప్రధాని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని, బడ్జెట్‌ను రూ.25 వేల కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని తెలియజేశారు.



# ఓయూ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పరీక్షల తేదీ ఖరారు

**మొదటి పేజీ తరువాయి**

ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ %షషష.శీంఖఅఖ.ఖఎ.అఅ%లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 పాయింట్లకుపైగా నమోదు



న్యూ ఢిల్లీ, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 పాయింట్లకుపైగా నమోదైంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లెవెల్స్ చూసి ఢిల్లీ ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. కాలుష్యం కట్టడికి ఢిల్లీ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. పరిస్థితులు ప్రమాదకరంగా మారడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రైమరీ స్కూళ్లు మూసి వేయాలని నిర్ణయించారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఇవి కొనసాగుతాయన్నారు. ఢిల్లీలో దాదాపు 432 పాయింట్లకుపైగా వాయు కాలుష్యం పెరిగింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-III ని అమలు చేస్తున్నట్లు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ప్రకటించింది. శుక్రవారం నుంచి ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. నిర్మాణ పనులు, కూల్చివేతలు నిలిపివేయాలని ఆదేశించింది. జాతీయ భద్రత, వైద్య ఆరోగ్యం, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. అలాగే ఢిల్లీ నగరంలోకి బిఎస్-3 వాహనాలు, డీజిల్ వాహనాలు ప్రవేశ పై నిషేధం విధించింది. ఇక ఢిల్లీలోని రహదారులు, చెట్లపై నీళ్లు చల్లే వాహనాల సంఖ్యను పెంచింది. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు ఢిల్లీ వాసులు. యమునా నది ఇంకా నురగలు కక్కుతూనే ఉంది. నదిలో నీరు ఇప్పటికే విషమంయగా మారిపోయాయి. అటు ముంబైలోనూ ఢిల్లీ తరహా పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఏక్యూఐ ఢిల్లీ స్థాయిలో లేకపోయినా క్రమంగా పెరుగుతున్న వాయుకాలుష్యంతో ఊపిరి ఆడని పరిస్థితి వస్తోంది. నెల రోజుల్లో శ్వాసకోస సమస్యలతో ఆస్పత్రికి వెళ్తున్నవారి సంఖ్య 20 శాతం పెరిగింది.

# టెక్నికల్ ప్రాబ్లమ్ వలన కొంత మందికి రుణ మాఫీ కాలే..

**మొదటి పేజీ తరువాయి**

కానీ రైతులకు డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామని, రైతులెవరూ అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. 2024, నవంబర్ 15న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, సిరిసిల్ల, వేములవాడలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ లోటు రాకుండా చూసుకుంటామన్నారు. ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎన్నికలు అయిపోయాయని.. ఇక నెక్స్ట్ స్థానిక సంస్థ ఎన్నికలు ఉన్నాయని గుర్తు చేశారు. మా ఎన్నికలు అయ్యాయి. ఇక మీ ఎన్నికలే మిగిలాయి, మేము మీ వెంట ఉంటామని, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, నిరసనలు చేయడానికి అవకాశం ఇచ్చాం. కానీ అధికారులపై దాడులు చేయడానికి కాదని ఫైర్ అయ్యారు. కలెక్టర్‌పై దాడి చేస్తే అరెస్ట్ చేయకుండా ఏం చేయాలని ప్రశ్నించారు. మల్లన్న సాగర్, మిడ్ మానేరు ప్రాజెక్టులలో ఏం జరిగిందో అందరికి తెలుసని, మేం దెబ్బలు తిన్నాం కానీ తిరిగి దాడులు చేయలేదన్నారు. తమది చేతగాని ప్రభుత్వం కాదని, వేగమేంటో చేసి చూపిస్తామన్నారు. కార్యకర్తలకి కష్టం వస్తే మేము మీకు అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. నేతన్నలకి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆత్మహత్యలు చేసుకోవద్దని, మీకు ఇబ్బంది ఉంటే మమ్మల్ని కలవండని అన్నారు. త్వరలోనే అన్ని పథకాలు ఇస్తాం. కాస్త ఓపికగా ఉండండని అన్నారు.

# ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు

**మొదటి పేజీ తరువాయి**

అని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. బోనస్ అని బోగస్ మాటలు చెప్పి కాంగ్రెస్ గెలిచిందని విమర్శించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సోదరుల డైరెక్షన్‌లోనే రాష్ట్రంలో పోలీసు నియామకాలు, బదిలీలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ చర్యల వల్లే వికారాబాద్‌లో కలెక్టర్ పై దాడి జరిగిందని మండిపడ్డారు. కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడుతోందని అన్నారు. కాంగ్రెస్‌కు ఏకైక ఏటీఎమ్‌గా తెలంగాణ మారిందని కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనానికి ప్రతిపక్షాలు అడ్డొస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపిస్తున్నారు. అసలు మూసీ పునరుజ్జీవనానికి బీజేపీ వ్యతిరేకం కాదని కీలక ప్రకటన చేశారు. మూసీ అభివృద్ధి కార్యచరణ, డీపీఆర్ లేదని అన్నారు. హైదరాబాద్‌లో ఇళ్లు కూలుస్తూ నల్లగొండలో రైతులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో పేదల ఇళ్లు కూల్చొద్దు అంటే బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్ అంటున్నారు. పేదల కోసం చావడానికైనా సిద్ధమని కిషన్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన సవాల్‌ను స్వీకరిస్తున్నాం నేడు పేదల ఇళ్లలో మూసీ పక్కనే నిద్రిస్తామని అన్నారు. పేదల ఇళ్లు కూల్చకుండా ప్రక్షాళన చేస్తే తప్పకుండా మద్దతిస్తామని తెలిపారు. కేటీఆర్‌ను అరెస్ట్ కాకుండా బీజేపీ అడ్డుకుంటుందనేది అసత్య ప్రచారం అని కొట్టిపారేశారు.

# సీఎం రేవంత్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

*ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్లు*

వరంగల్ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానం తో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీ ని కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన



ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 21వ తేదీన నిరుద్యోగుల కృతజ్ఞతల సభ

**మొదటి పేజీ తరువాయి**

మంది నిరుద్యోగ యువతతో ప్రభుత్వానికి జేజేలు పలికిస్తామని చనగాని చెప్పారు. వచ్చే నెల గ్రూప్ -2 పరీక్షలు అయిపోగానే నిరుద్యోగులతోని మరోసారి తెలంగాణ సమాజాన్ని కదిలించే రీతిలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి కృతజ్ఞతల సభను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులు, నిరుద్యోగులు అండగా ఉండాలని ఆయన సూచించారు. ఏడాదిలోపే 50 వేలకు పైగా ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని చనగాని వెల్లడించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇక అమెరికా వీసా కష్టమే!

అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ 'అమెరికా ఫస్ట్' అనే నినాదంతోనే రెండోసారి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈసారి తన ప్రభుత్వ విధానాల్లో వలసదారుల విషయంలో కఠినంగానే వ్యవహరించవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా హెచ్1బి వీసా విషయంలో కఠినమైన నిబంధనలు అమలులోకి తెస్తారని భావిస్తున్నారు. దేశాలన్నిటికన్నా అమెరికాయే తమ భవిష్యత్ గమ్యస్థానంగా భారతీయ యువత కలలు కంటుంటారు. చదువుల కోసం, అక్కడ ఉపాధి కోసం తహతహలాడుతుంటారు. అయితే ఈ విధంగా వలస జీవితాన్ని కోరుకునే వారికి ట్రంప్ విధానాలు అడ్డంకి కావచ్చన్న ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసా హోల్డర్లతో పాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువత ఐటి, ఫైనాన్స్ సంస్థల్లో పని చేస్తున్నారు. హెచ్1బి ప్రోగ్రామ్‌ను ట్రంప్ మొదటి నుంచి వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అమెరికాలోని సంస్థలు వృత్తిలో నైపుణ్యం కలిగిన ఇతర దేశాలకు చెందిన వారిని హెచ్1బి వీసా ద్వారా రప్పించుకుని తాత్కాలికంగా పనిచేయించుకుంటాయి. ఇదంతా నాన్ ఇమ్మిగ్రెంట్ ప్రక్రియ. ఇప్పుడు ట్రంప్ ఈ హెచ్1బి వీసా ప్రక్రియపై ఆంక్షలు విధించవచ్చని భావిస్తున్నారు. ఈ విధంగా ట్రంప్ ఆంక్షలు విధిస్తే అమెరికాలోని భారత ఐటి సంస్థలు, ఉద్యోగులకు కష్టాలు తప్పవని ఎస్‌బిఐ తన నివేదికలో పేర్కొంది. వర్క్ వీసాల విషయంలో ట్రంప్ ఇమ్మిగ్రేషన్ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేస్తే వీసా నిబంధనల్లో చెప్పుకోతగిన మార్పులు వస్తాయి. మన దేశం నుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, విజిటర్ వీసా, హెచ్ 4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 1 వీసా, 01 వీసా, పివీసా, ఆర్1 రెలీజియన్ వీసా ఈ విధంగా అనేక నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళ్తుండటం పరిపాటిగా వస్తోంది. ఇప్పుడు ఈ వీసా నిబంధనలను పటిష్టం పేరుతో ట్రంప్ కఠినం చేస్తే ఈ అవకాశాలు చాలావరకు తగ్గిపోతాయి. ముఖ్యంగా భారత్‌లోని ఐటి ప్రొఫెషనల్స్‌కు సమస్యలు ఎదురవడమే కాకుండా ఐటి కంపెనీల ఖర్చులు పెరుగుతాయన్న ఆందోళన వినిపిస్తోంది. అమెరికాలో పనిచేస్తున్న భారత ఐటి కంపెనీల నియామక సామర్థ్యాలపై ట్రంప్ ఆంక్షల ప్రభావం తీవ్రంగా ఉండవచ్చు. దీనివలన అమెరికాలో స్థానికంగా ఉద్యోగాల కోసం భారత సంస్థలు అత్యధికంగా వనరులను కేటాయించాల్సి ఉంటుంది. ఇది కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతుందని ఎస్‌బిఐ నివేదిక పేర్కొంది. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ఆయన మొదటి దఫా అమెరికాను పాలించినప్పుడు వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి. అప్పుడు జారీ చేసిన నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాల సంఖ్య ఏడాదికి దాదాపు 10 లక్షల చొప్పున ఉన్నాయి. 2023లో దాదాపు 14 లక్షల మంది భారతీయులు హెచ్1బి వీసాను పొందారు. దీనికి తోడు ఇటీవల అమెరికా తీసుకున్న నిర్ణయం భారతీయ కుటుంబాలకు చెందిన వేలాది మంది పిల్లల భవిష్యత్‌కు త్రిశంకు స్వర్గంగా మారింది. చిన్న వయసులోనే తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వచ్చినవారు అక్కడే పెరిగి, చదువులు పూర్తి చేసుకుని తమకు 21 ఏళ్లు రాగానే అమెరికా ప్రభుత్వం వారిని స్వదేశానికి దయచేయండి అని చెప్పడం వివాదాస్పదంగా తయారైంది. ఇదిలా ఉండగా, అమెరికాలో ఆశ్రయం పొందడానికి దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ సమాచారం ప్రకారం 2021లో భారతీయుల నుంచి వచ్చిన దరఖాస్తుల సంఖ్య 4330 గా ఉండగా, 2023 నాటికి ఈ సంఖ్య 41,330 కి పెరిగింది. మొత్తమ్మీద 202123 మధ్య ఈ దరఖాస్తుల పెరుగుదల అత్యధికంగా ఉండడం గమనార్హం. అమెరికాలో ఆశ్రయం కోసం 2021లో 63,340 దరఖాస్తులు రాగా, వీటిలో 16,550 మందికి ఆశ్రయం కోసం అనుమతులు లభించాయి. 2023 నాటికి ఈ విధమైన దరఖాస్తుల సంఖ్య ఏకంగా 4,56,750 కి పెరిగింది. ఇందులో 54,350 మందికి మాత్రమే అనుమతి లభించింది. యుఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెన్సీ సమాచారం ప్రకారం గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్య కాలంలో ఎలాంటి అధికారిక ధ్రువీకరణ పత్రాలు లేకుండా అమెరికాలో అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించే వారిలో దాదాపు 29 లక్షల మంది దొరికిపోయారు. ఇలా పట్టుబడిన వారిలో భారతీయులు 90,415 మంది వరకు ఉండడం గమనార్హం. ఈ పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వం ఎలాంటి విధానాలు తీసుకుంటుందో చర్చనీయాంశంగా మారింది.

# గిరిజనుల సంక్షేమ కోసం పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి బిర్సా ముండా

**- నేటి యువత పోరాట యోధుల కళలను నెరవేర్చాలి**

**- బిర్సా ముండా కలలను సాకారం చేయాలి**

**- ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా**



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని ప్రధాన సమావేశ మందిరంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురలీ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి లతో కలసి ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పులమలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం 78 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఆ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 1875 నవంబర్ 15వ తేదీన జన్మించిన బిర్సా ముండా చిన్నతనంలోనే బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించారని, గిరిజనులలో మన సంస్కృతి మన విధానం అనే నినాదాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మ పథకం ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గత సంవత్సరం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా 24 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి వాటి ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పథకం కింద జిల్లాలో 92 గ్రామాలను ఎంపిక చేశారని ఈ సందర్భంగా తెలిపారు. గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారని అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాలు గల గిరిజన యువకుడు ప్రపంచాన్ని పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని , గిరిజనుల జీవన విధానం సంస్కృతి హక్కులు పరిరక్షణ కోసం ఎంతగానో పోరాటం చేశారని ప్రత్యేకంగా స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పోరాటాలు కీలకపాత్ర పోషించాయని తెలిపారు. గిరిజన గ్రామాలు ఎవరి ఆధీనంలో బందీగా ఉండలేవని మా గ్రామాలు మా హక్కులు స్వతంత్రంగానే ఉంటాయని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గ్రామాలకు స్వతంత్రాన్ని ప్రకటించుకొని పాలించిన మహానుభావుడని కొనియాడారు. గతంతో పోలిస్తే గిరిజన ప్రాంతాలు గిరిజనుల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి చెందాయి మరింత అభివృద్ధి చెందాలంటే ఎలాంటి ప్రణాళికలు పథకాలు విది విధానాలు తీసుకురావాలో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

పూర్వకాలంలో గిరిజనులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని బ్రిటిష్ ప్రభుత్వంలో దాదాపు 200 కు పైగా తెగలు క్రిమినల్స్ గా చిత్రీకరింపబడి వారి సొంత ప్రాంతంలో నివసించలేక అనేక ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ బిర్సా ముండా బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం ఎంతగానో పోరాడిన మహనీయుడని కొనియాడారు. అడవి, భూమి, నీటి పై ఉన్న సర్వహక్కులు వాటిని కాపాడుకోవడం కోసం వాటి పరిరక్షణ కోసం పోరాటం చేసి , చోటా నాగపూర్ అనే కౌలు చట్టాన్ని తీసుకొచ్చారని, వనజాతి – జనజాతి – మన గిరిజన జాతి అని వారి హక్కుల కోసం పోరాడాడని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో బీర్సా ముండా గిరిజన జాతుల హక్కుల కోసం పోరాటం చేశారని అదేవిధంగా కొమరం భీమ్ కూడా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని వీరి భావాలను ఆదర్శంగా తీసుకొని గిరిజన యువత ముందుకెళ్లాలని సూచించారు. గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న గిరిజన సంక్షేమ శాఖ అధికారి సైదా, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి ఎర్రయ్య కలెక్టరేట్ పరిపాలనాధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమ కోసం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వ్యక్తి బిర్సా ముండా

**ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా**

ములుగు జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. శుక్రవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల వైటీసీ కేంద్రంలో జన్ జాతీయ గౌరవ్ దివస్ దినోత్సవం, బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ, శరత్, అదనపు కార్యదర్శి జ్ఞానేష్ భారతి IAS, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఐ టి డి ఏ పి ఓ చిత్రమిశ్ర, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, డైరెక్టర్ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ భనోత్ రవి చందర్ లతో కలసి ఆదివాసీల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పులమలలువేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ భూమి, నీటి కోసం పోరాటం చేయడమే కాకుండా భూమి శిస్తును వ్యతిరేకిస్తూ గిరిజన జాతి అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ యువ దినోత్సవం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ కోసం 78 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఆ నిధులతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 1875 నవంబర్ 15వ తేదీన జన్మించిన బిర్సా ముండా చిన్నతనంలోనే బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించారని, గిరిజనులలో మన సంస్కృతి మన విధానం అనే నినాదాలు ఇచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 360 కోట్లు కేటాయించిందని అన్నారు. గిరిజనుల సంక్షేమ కోసం హక్కుల సాధన కోసం పోరాటాలు చేసే గొప్ప వ్యక్తులు నేటికీ ఉన్నారని అన్నారు. ములుగులో ఏర్పాటు చేసిన జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గిరిజనులకు 80 శాతం సీట్లు కేటాయించాలని ఎంపీ బలరాం నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేటి తరం యువత స్వాతంత్ర సమరయోధుల కలలను నెరవేర్చాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ దివాస్ దినోత్సవం ములుగు జిల్లాలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేశంలోని 12 కోట్ల జనాభా కలిగిన ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, పట్టణాలకు ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామాలలో సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోతున్నారని అన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ చేపడుతున్న పనులను గిరిజనులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని, గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో ఎస్సీ ఎస్టీ జాతీయ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. దేశంలో ఉన్న ఆదివాసి తెగలు గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సవాలు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎస్టీ కమిషన్ పై ఇప్పటివరకు గిరిజనులకు సరైన అవగాహన లేదని స్థానిక అధికారులు యువకులు, గిరిజనులకు జాతీయ ఎస్టీ కమిషన్ ప్రయోజనాలు గిరిజనులకు ఎలాంటి న్యాయాలు చేకూరుస్తుంది అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గిరిజనులకు పరిపాలనలో, వారి హక్కులను పొందడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తినా వెంటనే ఎస్టీ కమిషన్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ట్రై కార్ చైర్మన్ బేల్లయ్య నాయక్ మాట్లాడుతూ 20 సంవత్సరాలు గల గిరిజన యువకుడు ప్రపంచాన్ని పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడని, గిరిజనుల జీవన విధానం సంస్కృతి హక్కులు పరిరక్షణ కోసం ఎంతగానో పోరాటం చేశారని ప్రత్యేకంగా స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పోరాటాలు కీలకపాత్ర పోషించాయని తెలిపారు. గిరిజన గ్రామాలు ఎవరి ఆధీనంలో బందీగా ఉండలేవని మా గ్రామాలు మా హక్కులు స్వతంత్రంగానే ఉంటాయని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గ్రామాలకు స్వతంత్రాన్ని ప్రకటించుకొని పాలించిన మహాను భావుడని కొనియాడారు. గతంతో పోలిస్తే గిరిజన ప్రాంతాలు గిరిజను ల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి చెందాయి మరింత అభివృద్ధి చెందాలంటే ఎలాంటి ప్రణాళికలు పథకాలు విది విధానాలు తీసుకురావాలో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వకాలంలో గిరిజనులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని బ్రిటిష్ ప్రభుత్వంలో దాదాపు 200 కు పైగా తెగలు క్రిమినల్స్ గా చిత్రీకరింపబడి వారి సొంత ప్రాంతంలో నివసించలేక అనేక ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం బీర్సా ముండా జన్మదినాన్ని ఆదివాసీల జన జాతీయ గౌరవ దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. బీర్సా



ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా 15 వ తేదీ నవంబర్ రోజున భారత ప్రభుత్వం ఆదివాసీల జన జాతీయ గౌరవ దినంగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. బిర్సా ముండా బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం ఎంతగానో పోరాడిన మహనీయుడని కొనియాడారు. అడవి, భూమి, నీటి పై ఉన్న సర్వహక్కులు వాటిని కాపాడుకోవడం కోసం వాటి పరిరక్షణ కోసం పోరాటం చేసి , చోటా నాగపూర్ అనే కౌలు చట్టాన్ని తీసుకొచ్చా రని , వనజాతి – జనజాతి –మన గిరిజన జాతి అని వారి హక్కుల కోసం పోరాడాడని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో బీర్సా ముండా గిరిజన జాతుల హక్కుల కోసం పోరాటం చేశారని అదేవిధంగా కొమరం భీమ్ కూడా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేశారని వీరి భావాలను ఆదర్శంగా తీసుకొని గిరిజన యువత ముందుకెళ్లాలని సూచించారు. గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఆచరణలోకి తీసుకురావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మ పథకం ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం గత సంవత్సరం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా 24 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి వాటి ద్వారా గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ పేసా గ్రామపంచాయతీలుగా ఎన్నికైన అక్కినపల్లి మల్లారం, పసర, రాయిని గూడెం గ్రామాలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సీడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి గిరిజన ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమము లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి డి పోచం, పెస కోఆర్డినేటర్ ప్రభాకర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, విద్యార్థి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా 150 జయంతి

హుస్నాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో హుస్నాబాద్ గిరిజన బాయ్స్ సంక్షేమ హాస్టల్ లో బిర్సా ముండా జయంతి నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా సర్వశిక్ష భియాన్ జిల్లా మానేటంగ్ అధికారి భాస్కర్ మరియు నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బిర్సా భగవాన్ భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు. ఇతడు ముండా జాతికి చెందినవాడు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝూర?ండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. 22 ఏళ్ల వయసు ( 1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా. బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాత్రంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్ల




కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనదని అన్నారు. అయినా పోరాట స్ఫూర్తి ఈనాటి యువతకు అదర్శం అని అన్నారు. ఆయన ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్,రాజు ,హాస్టల్ ప్రిన్సిపల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# దశ దిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న



గోవిందరావుపేట, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): శుక్రవారం దశ దిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న పాల్గొన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో మాలోత్ బాలు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి దశ దిన కార్యక్రమంలో భూక్య జంపన్న పాల్గొని మాలోత్ బాలు గారి చిత్ర పటానికి పూలు సమర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ, వాంకుడోత్ రాజుగారు, మాలోత్ రవీందర్ గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథ, 2024 పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా విద్యాశాఖ అధికారి డిఈఓ వి. రాజేశ్వర్ జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం ప్రియతమ నేస్తం అని అన్నారు .ఒక మంచి పుస్తకం ఓ మంచి మిత్రులతో సమానం, పుస్తకానికి మిత్రునికి అంతటి సాపత్యం,సాన్నిహిత్యం సాహితీ బంధం ఉందని మంచి మిత్రుడు ఉన్నవాడు తన స్నేహితునికి అపకారం తలపెట్టడని. అలాగే పుస్తకం కూడా కీడు చేయదని, విలువలు నేర్పిస్తుందని మార్గదర్శకంగా ఉంటుందని మానసిక పరిణతిని పెంపొందిస్తుందని, కొత్త విషయాలు తెలియజేస్తుందని. సామాజిక అంశాలను నేర్పిస్తుందని అన్నారు. కాబట్టి పుస్తకం చదివే అలవాటు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒత్తిడి తగ్గించే దివ్య ఔషధం పుస్తక పఠనం అన్నారు. ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం ఆధ్యాత్మిక సాహిత్యం దేశ చరిత్రలు, పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ జి విజయేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి అశోక్, అనిల్, సతీష్ గ్రంథాలయ పాఠకులు సాహితీవేత్తలు పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్పిటల్ ల పై చర్యలేవి

**డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి తిరుపతి**



హనుమకొండ, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): వైద్యం పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలను దోచుకుంటున్న హనుమకొండ నగరంలోని ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలేవని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి. తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. నగరంలో ప్రవేటు హాస్పటల్ లు రెచ్చిపోతున్నాయని, వైద్యం, టెస్టులు, స్కానింగ్ ల పేరుతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు హాస్పటల్లో ఫీజులు నియంత్రణకు చట్టం లేకుండా పోయింది, ప్రభుత్వం కనీస ఫీజులను నిర్ణయించాలని, ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో కూడా పొందపరచడం లేదని, ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజులను పెంచుకొని, హాస్పిటల్కు వచ్చే రోగులను దోచుకుంటున్నారు, కరోనా టైంలో స్కానింగ్ లకు ఫీజులు నిర్ణయించి, వదిలేసినా ప్రభుత్వం, దాన్ని మళ్లీ పట్టించుకోకపోవడం వల్లే ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఇష్టం వచ్చిన ఫీజులను వసూలు చేస్తూ, మధ్య దళారులకు కమీషన్లు ఇవ్వడం కోసం రోగుల వద్ద నుంచే ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారు, స్కానింగ్, టెస్టులు, ఆపరేషన్లకు , ఓపి,ఐపీలకు ప్రభుత్వమే ఫీజుల నిర్ణయించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ ఆవరణంలోనే సొంతగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకొని, కమిషన్లు వచ్చే మందులను రాస్తున్నారు. జనరిక్ మందులను రాసే జీవో ను అమలు చేయాలని, కనీస నిబంధనలో పాటించకుండానే నివాస ప్రాంతానికి యోగ్యమైన భవనంలో హాస్పటల్లో నిర్వహిస్తున్నారని, దానిపై ప్రభుత్వం ఎందుకు స్పందించదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి హనుమకొండ నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంధన్ హాస్పిటల్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు హనుమకొండ నగరంలోని బస్టాండ్ దగ్గర ఉన్న బంధన్ ప్రైవేట్ హాస్పిటల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తిరుపతి ప్రశ్నించారు. హాస్పటల్లో వైద్యం వికటించి తీవ్ర ఇబ్బందులు పడ్డ జర్నలిస్ట్ కృష్ణ 14 లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు . దీనికి కారణమైన ప్రధాన్ హాస్పిటల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వం అధికారులకు ఎందుకు అంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరో దానికి ఉదాహరణ ప్రధాన్ హస్పటల్ అన్నారు. రోగుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, నిబంధనలు పాటించని ప్రధాన్ హాస్పిటల్ ను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, ఎన్. మౌనిక, నాయకులు ఎస్. కర్ణాకర్, రాజు, సమ్మయ్య, అశోక్, ఎం. సతీష్, జె. కుమార్ స్వామి, అనీల్, రవితేజ రాజేందర్ పాల్గొన్నారు.

# హామీలు మర్చించడానికే చేతకాక అక్రమ కేసులతో బెదిరింపులా

**– కాముని శ్రీనివాస్, కీసరి పాపయ్య జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**



చిన్నకోడూర్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రైతుల అనుమతి లేకుండా ఫార్మా కంపెనీ వేయడం సరైనది కాదని ఫార్మా కంపెనీ వేసే కంటే ముందు రైతుల అనుమతి తీసుకుంటే బాగుండేదని దౌర్జన్యంగా రైతుల నుండి భూములను లాక్కోవడానికి రేవంత్ రెడ్డి తాపత్రయ పడుతున్నాడని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నాడు చిన్నకోడూరు మండల కేంద్రంలో ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ కలెక్టర్ అభిప్రాయ సేకరణలో అన్ని పార్టీలకు చెందిన రైతు నాయకులు ఉన్నారని కానీ టిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన రైతుల పైన అక్రమ కేసులు పెట్టి వారిపైన లాఠీలు జైల్లో పెట్టడం స్వతంత్ర భారతదేశ నికే వ్యతిరేకమని మండిపడ్డారు. కెసిఆర్ హరీష్ రావులు రాష్ట్ర రైతుల కోసం ప్రాజెక్టులు నిర్మించాలని చూసినప్పుడు అడ్డుపడ్డ రేవంత్ రెడ్డి మీ సొంత అల్లుని స్వలాభం కోసం ఫార్మా కంపెనీ తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు ఎలా గురిచేస్తామని ప్రాజెక్టులు రైతుల బాగు కోసమని మీ ఫార్మా కంపెనీ మీ ఇంటి లాభం కోసమని మీకోసం రైతులను ఇబ్బంది పెడుతూ దౌర్జన్యంగా వ్యవసాయ భూములు లాక్కోవాలని చూడడం సరైనది కాదని ఫార్మా కంపెనీలు అటవీ ప్రాంతంలో గుట్టల ప్రాంతాలలో వ్యవసాయానికి పనికిరాని భూములలో కంపెనీలు ఏర్పాటు చేయాలి కానీ ఇలా వ్యవసాయ భూములలో పరమ కంపెనీలు పెట్టడం ఏమిటని దాన్ని వ్యతిరేకిస్తే అక్రమ అరెస్టు చేసి రైతులను బిఆర్ఎస్ నాయకులను జైల్లో పెడతావా కన్నతల్లికి బువ్వ పెట్టినవాడు పిలతల్లికి బంగారు గాజులు చేయిస్తా అన్నట్లు సొంత నియోజకవర్గ రైతులనే అక్రమ కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను ఏం ఉద్ధరిస్తావని మండిపడ్డారు. ఉచ్చిన హామీలను నెరవేర్చలేకనే బీఆర్ఎస్ పైన అక్కస్సును వెళ్ళకక్కుతూ ప్రశ్నించే నాయకులపైన అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసి ప్రజలను బయపెట్టాలని చూస్తున్నాడని నువ్వు బయపెడితే బయపడదనికి ఇక్కడ ఎవరు లేరని కేసీఆర్, హరీష్ రావు, కేసీఆర్ ఉద్యమం నుండి వచ్చిన నాయకులని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఊరికేనే రాలేదని తెలంగాణ ప్రజలను కూడా గట్టడానికి పదేండ్లు కష్టపడి అనేక వదిదుడుకులను ఎదురుకిని ప్రాణాలను పనంగాపెట్టి తెచ్చుకున్న తెలంగాణ నీలాంట్టి మూర్ఖులు ప్రజలను రైతులను కష్టాలకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ కానీ కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లు కానీ చూస్తూ ఉరుకునేది లేదని వారు అన్నారు.

# జర్నలిస్టుల రక్షణ చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలి

**– ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం డిమాండ్**



వరంగల్ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల రక్షణ చట్టం రూపొందించి దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. ఈ రోజు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ వరంగల్ జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఏ సందర్బంగా నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ, జర్నలిస్టుల రక్షణ కోసం జర్నలిస్టు రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని అన్నారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, మరియు తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చట్టం తీసుకురావాలని కోరారు. సమావేశంలో కండికొండ మోహన్ అధ్యక్షుడిగా, అవునూరి కుమారస్వామి జనరల్ సెక్రటరీగా, బత్తుల సత్యం ఖజాంచీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ప్రధాన డిమాండ్లు:**

1. సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి
జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.
2. చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి, వాటిని ఎమ్ప్యానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు.
3. మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు.
4. మీడియా ఉద్యోగుల సంక్షేమం
జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు.

జిల్లా కార్యవర్గం : అధ్యక్షుడిగా కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శిగా అవునూరి కుమార్, కోశాధికారి బత్తుల సత్యం, ఉపాధ్యక్షులుగా లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నగపూరి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా ఈద శ్రీనాథ్, వల్లేపు భాగ్యరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచకం నర్సయ్య, అడుప అశోక్, నీరూటి శ్రీహరి, నాగపూరి అవినాష్, కార్యవర్గ సభ్యులుగా గోనె కమలాకర్, సుంకరి కళ్యాణ్, మంతెన సురేష్ లు ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శిగా రావుల నరేష్ ను ఎన్నుకోవటం జరిగింది.

# అధికారులపై దాడి హేయమైన చర్య

**– దాడికి సూత్రధారులపై చర్యలు తీసుకోవాలి**

**– పరిస్థితులను అంచనాలో ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు విఫలం**

**ఎన్ హెచ్ ఆర్ సిరాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము**



కరీంనగర్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రాజకీయాలకు అతీతంగా సేవలు అందించే ప్రభుత్వ అధికారులపై, ఉద్యోగులపై దాడులు సమంజసం కాదని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సుంకనపల్లి రాము అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో అధికారులపై జరిగిన దాడిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇదే సమయంలో ముందస్తుగా ఇక్కడి పరిస్థితులను అంచనా వేయడంలో ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు విఫలం చెందాయని ఆయన అన్నారు. ఈ ఘటనకు సూత్రధారులైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇదే సందర్భంలో అమాయకులైన రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం పెద్ద మనసుతో ఉపసహరించుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని ఆయన అన్నారు. వారిని దాడులకు ఉసిగొలిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూములను కోల్పోతున్నామనే బాధను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు, ఘర్షణలు సమస్యలకు పరిష్కారం చూపవని, కోర్టులు చట్టాలు, చర్చలతో సమస్యలను పరిష్కరించుకోవచ్చని బాధిత రైతులకు ఉద్బోధించారు. ఈ ఘటనలో రైతులు కూడా పాశ్చాతాపం చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సంఘటనను రాజకీయాల కంటే రైతుల సమస్యగా భావించాలని, రైతుల సమస్యకు పరిష్కారం చూపాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారులు ఉద్యోగులపై జరిగిన దాడిని మాత్రం ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. దాడిలో గాయపడిన అధికారులకు సంఘీభావం ప్రకటించాలని వారికి అండగా, ధైర్యంగా అన్ని పక్షాలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, స్టేట్ కమిటీ సభ్యులు పృధ్విరాజ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ బీర్స ముండా 150వ జయంతి వేడుకలు





కన్నాయి గూడెం, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకలులో భాగంగా ములుగులో నిర్వహించిన గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము కార్యక్రమంకు మండలంలోని సర్వాయి గ్రామ పోడు రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు అయిన పోడు రైతులకు, ఎంపీ బలరామ్ నాయక్, ఎస్టి కార్పొరేషన్ డైరెక్టర్ శరత్ సార్ మరియు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉచితంగా మినుముల విత్తనాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తేజోవతి, మండల వ్యవసాయ మహేష్, నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఆఫీసర్ నవ్యత, ఈరయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి కళ్యాణి రైతులు పాల్గొన్నారు

# సిఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లను నిర్వహించాలి

**– దేవాదాయ ధర్మాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా**



జనగామ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): శుక్రవారం, హైదరాబాదులోని సచివాలయంలో ఈ నెల 19న వరంగల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు తగిన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్, డయాస్ ఏర్పాట్లు, పార్కింగ్, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కాళోజీ కళాక్షేత్రంతో పాటు పలు అభివృద్ధి పథకాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అలాగే కాకతీయ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో స్వయం సహాయక సంఘాలతో (ఎస్‌హెచ్‌జీ) సమావేశం కానున్నట్లు తెలిపారు. అలాగే మహిళలు ఎక్కువ దూరం నడవకుండా పక్కాగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ మహిళలు, పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కాలంలో సాధించిన విజయాలను ప్రదర్శించాలన్నారు. అదే విధంగా 19న వరంగల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రజల్లో మరింత ఎక్కువగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ అండ్ బి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ ఐ అండ్ పిఆర్ హరీష్ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): వయోవృద్ధులకు సంబంధించిన కేసుల పరిష్కారానికి నిర్ణీత గడువులోగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం పరిధిలో వచ్చిన కేసుల పరిష్కారం కోసం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ వయో వృద్ధులకు సంబంధించిన కేసులను అధికారులు పరిష్కరించాలని అన్నారు. ట్రిబ్యునల్ లో నమోదైన కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కేసుల పరిష్కారంలో భాగంగా ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. వయోవృద్ధులకు సంబంధించిన కేసులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆర్డీవోల పరిధిలో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం




దేవరకద్ర, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం నర్సింగాపురం తండాలో అంజు నాయక్ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. దింతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి పెద్దదిక్కైనా అంజు నాయక్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. అందరిలో ఒక్కడిగా కలిసిపోయి ఉండే అంజు నాయక్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులే కాక కాలనీవాసులు, గ్రామస్తులు సైతం కన్నీరు మున్నీరయ్యారు. నర్సింగాపురం తండా మరియు కొన్నూర్ చిన్న తండా గ్రామస్తులందరూ కలిసి ఎవరికి వారు తోచిన ఆర్థిక సాయం చేసి రూపాయలు 23,200 వేలను బాధిత కుటుంబానికి రెండు తాండల ప్రజలు ఆర్థిక సాయం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంజు నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పారా మెడికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): శుక్రవారం, తెలంగాణ పారా మెడికల్ బోర్డు సెక్రటరీ నోటిఫికేషన్ అనుగుణంగా జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సు (రెండేళ్ళు), డిప్లొమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్సు (రెండేళ్ళ)కు గాను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సులకు బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తుల సమర్పనకు ఈ నెల 20న చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్ సైట్ లో www.gmcjangaon.org సంప్రదించాలని ఆయన కోరారు.

## 101 ఏళ్ల వయసులో జపాన్ యువరాణి కన్నుమూత



జపాన్ రాజకుటుంబానికి చెందిన అత్యంత పెద్ద వయస్కురాలు, జపాన్ యువరాణి యురికో కన్ను మూశారు. ఆమె వయసు 101 సంవత్సరాలు. టోక్యో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రిన్సెస్ యురికో తుదిశ్వాస విడిచారని రాజకుటుంబం ఒక ప్రకటనలో తెలియజేసింది. యురికో మరణానంతరం జపాన్ రాజకుటుంబంలో మరి 16 మంది మాత్రమే మిగిలారు. కాగా, యువరాణి అస్తమయం నేపథ్యంలో జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా సంతాపం తెలియజేశారు. ఆమె మరణం పట్ల విచారం వ్యక్తం చేయడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి అని ఇషిబా తన ప్రకటనలో పేర్కొన్నారు. జపాన్ ప్రజలు అందరితో పాటు తాను కూడా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని ఇషిబా వెల్లడించారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, ఒక మోస్తరు పక్షవాతం కారణంగా యువరాణి యురికో గత మార్చిలో ఆసుపత్రిలో చేరారు. ఆమె మూత్రపిండాలు, గుండె పని తీరు కూడా క్షీణిస్తున్నట్లు వైద్య పరీక్షలో వెల్లడైంది.

## కల్లాలు లేక రోడ్డుపైనే కర్షకులు



రామారెడ్డి : రైతుల కోసం ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ ఫలాలు ఏ మేరకు అందుతున్నాయో గానీ, పంట పండించి, ఆరబెట్టి విక్రయించుకుందామంటే కల్లాలు లేక రోడ్లపై వరి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. గతంలో కల్లాల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధుల కింద కల్లాలను మంజూరు చేసిన, కొందరు రైతులు నిర్మించుకున్న నీధులు మంజూరులో జాప్యంతో రైతుల ముందుకు రాకపోవడం, కల్లల నిర్మాణం అనుకున్న లక్ష్యానికి చేరుకోకపోవడంతో పండించిన పంటను రైతులు రోడ్డుపై ఆరబెట్టడంతో ఆరబెడుతున్న రైతులకు, రోడ్డుపై వస్తున్నా వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. గతంలో ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు కల్లాలని ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- మంచివారితో స్నేహం కొనసాగించాలి**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్**




హనుమకొండ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): రోజున బాలల దినోత్సవం సందర్భంగా ఆటో నగర్ లోని బాలుర పరిశీలక గృహములో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేపించి, అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలిసీ, తెలియని వయసులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా, చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడుకున్న జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. మంచి మిత్రులతో సహవాసం చేయాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాంతాలను, రిజిస్టర్ లను, ఆహార సరుకులను, రోజువారి ఆహార నియమావళిని, ఔషధాలను, సి.సి.కెమెరాలను తనిఖీ చేయడం జరిగింది. ఎల్లప్పుడూ పరిసరాలను, గదులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని సిబ్బందికి సూచించారు. బాలురకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత ను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హోమ్ సూపరింటెండెంట్ వి. శ్రీదేవి, జువైనల్ బోర్డు మెంబర్లు యం.సుభాష్, డా.గోపికా రాణి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మండల విద్యాధికారి మరియు రచయిత %వీ%.ప్రభు దయాల్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. కష్టం తో కాకుండా ఇష్టంతో చదువాలని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పిల్లల్లో దాగున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండి, పోటీ తత్వ నెల వరకు బహుమతులు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, భావంతో కూడిన పద్యాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన చిత్రాలను చూసిన ఆయన అభినందించ దంతో పాటు పద్యాలను చెపుతున్న చిన్నారులను వెన్నుతట్టి ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల శాఖ గ్రంథాపాలకులు మధుబాబు, నాగన్న గార్లు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు


# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు



వరంగల్ జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు. హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం, కాజీపేట ఆర్వోబీ ని కలెక్టర్లు , పోలీస్ కమిషనర్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ, కుడా, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు సీటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ కోసం సీటింగ్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో అభ్యర్థులకు అనుకూల వాతావరణం ఉండే విధంగా పరిసరాల్లో జన సంచారం లేకుండా 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అంతే కాకుండా, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, అత్యవసర వైద్య కేంద్రం వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులు సౌలభ్యం కొరకు పరీక్షల సమయంలో అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

# చిన్నవయస్సులోనే ప్రాణ త్యాగం చేసిన బిర్సాముండ




ఆదిలాబాద్ టౌన్: బిర్సాముండ ఆదివాసిల కోసమే కాకుండా దేశ ప్రజలందరి పక్షాన బ్రిటీష్ వారితో పోరాడి చిన్నవయస్సులోనే ప్రాణ త్యాగం చేశారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో జనజాతి గౌరవ దివాస్, భగవాన్ బిర్స ముండ జయంతి వేడుకలను ఎస్టీయూ భవనంలో నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఆదివాసి ఉద్యమాలను చిన్నచూపు చూశారని అన్నారు. ద్రౌపది ముర్ము లాంటి గిరిజన మహిళకి దేశ ప్రథమ పౌరురాలిగా రాష్ట్రపతిగా చేసిన ఘనత మోడీకె దక్కుతుందన్నారు. ఆదివాసి విద్యార్థులు సంక్షేమం కోసం వనవాసి కళ్యాణ పరిషత్ అనేక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దేశం మొత్తం ఆదివాసి విద్యార్థుల సంక్షేమంకోసం పనిచేస్తోందని, ఆదిలాబాద్ లో ఇప్పటి వరకు 300 కి పైగా విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ వనవాసి కళ్యాణ పరిషత్ లో ఇచ్చినట్లు పేర్కొన్నారు.. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఇందూర విభాగ్ ప్రచారక డివి, ఎన్వి శివకుమార్, కళ్యాణ పరిషత్ తెలంగాణ కార్యదర్శి,జిల్లా సహకార్యదర్శి నావ,మేస్రం జంగు ఉన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-3 పరీక్షలు ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలోని 39 కేంద్రాల్లో జరుగుతాయని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తెలిపారు. 13478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. అభ్యర్థులు సకాలంలో చేరాలని, సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, లాగ్ టేబుల్స్, బ్యాగులు నిషేధమని చెప్పారు. బయోమెట్రిక్ విధానం కారణంగా మెహందీ, టాటూలు పెట్టకుండా ఉండాలని సూచించారు.

# ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ





సికింద్రాబాద్, నవంబర్ 15 (తీన్మార్ న్యూస్): శుక్రవారం రోజున సికింద్రాబాద్ క్లాక్ టవర్ అమరవీరుల స్తూపం దగ్గర ఈ నెల 27, 28 రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర వాల్ పోస్టర్ ను రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ అధ్యర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ ఉపాధ్యక్షులు రగుల రాజు, ఆర్గనైజ్ సెక్రటరి భారపు లిగారెడ్డి, కోశాధికారి అరుముల్లా ఉమేందర్,గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం




**- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి**

మహబూబాబాద్: ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, అధ్యాపక, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ %-% ఖమ్మం-నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలో అధ్యాపకులను, ఉపాధ్యాయులను కలిసి తనకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, విద్యారంగం సమస్యల పరిష్కారం కోసం ఐదున్నరేండ్లుగా నిరంతరం ప్రభుత్వంతో పోరాడి కొన్ని సాధించామన్నారు. మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత శ్రమించి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో అధ్యాపక, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడతానని హామీ ఇచ్చారు. మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలి సభ్యునిగా మరోసారి తనను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో సరైన వసతులు కల్పిస్తూ బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు సకాలంలో చెల్లించాల్సిన ఐదు డీఏలలో ఒకటి ప్రకటించి నిరాశకు గురిచేశారని చెప్పారు. మిగతా డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో 317తో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలన్నారు. గురుకుల పాఠశాలలో వార్డెన్లను నియమించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.కుమార్, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.

# అపోహలు.. అనుమానాలు వద్దు

**– ప్రభుత్వ పథకాలు ఏవీ పోవు**
**– ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి**
**–, 2024 సమాచారం ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్**



బంజారాహిల్స్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అపోహలు, అనుమానాలు వద్దని.. ఈ సర్వే వల్ల ప్రభుత్వ పథకాలు ఏవీ పోవని హైదరాబాద్ ఇన్‌చార్జి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంజారాహిల్స్ డివిజన్ పరిధిలో ఎన్‌బీటీ నగర్ ఎన్‌క్లెవ్ అపార్ట్‌మెంట్‌లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జీహెచ్‌ఎంసీ మేయర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. అలాగే, మిథాలీ నగర్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్‌తో పాటు మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల స్థితిగతులను తెలుసుకుని భవిష్యత్ ప్రభుత్వ ప్రణాళిక ద్వారా మంచి మార్పు తీసుకొచ్చేందుకు, ఆదర్శవంతమైన పాలన ఇచ్చేందుకు సర్వే ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 30 శాతం సర్వే పూర్తయిందన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 4 లక్షలా 50 వేల ఇండ్లకుపైగా సర్వే జరుగుతుందని, రాష్ట్రంలో 85 వేల మందికిపైగా ఎన్యుమరేటర్లు పనిచేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. ఈ సర్వే వల్ల ప్రభుత్వ పథకాలను తొలగించబోమని, ఇంకా పథకాలు అమలు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమాచారం గోప్యంగా ఉంటుందని భరోసానిచ్చారు. ప్రధాని మోడీ స్పందించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతున్నదని, క్యాబినెట్ తీర్మానం తర్వాత అసెంబ్లీలో కూడా తీర్మానం పెట్టుకుంటామని తెలిపారు. తెలంగాణలో ఉన్న అన్ని కుల సంఘాలు మీ కులాలను చైతన్యపరచాలని కోరారు. సర్వే సందర్భంగా బ్యాంక్ అకౌంట్ డిటైల్స్ అడగడం లేదని, ఒకటి రెండు ఉన్నాయా లేదా అని సమాచారం మాత్రమే అడుగుతున్నామని, బ్యాంక్ ఖాతాకు ఆప్షన్ అడుగుతున్నామని చెప్పారు. ఆధార్ కార్డు తప్పనిసరి కాదన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అధికారులు జిల్లా కలెక్టర్‌లు మీ అనుమానాలు నివృత్తి చేస్తారని, ఎన్యుమరేటర్లకు ఎక్కడైనా ఇబ్బంది ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకాలు కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.సర్వే సమాచారం అధ్యయనం చేసి ఏ వర్గాలకు అయితే న్యాయం జరగలేదో వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ సర్కిల్ 18డీఎంసీ,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పండిన ప్రతి గింజను తప్పక కొనుగోలు చేస్తాం

**– బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైంది**
**– ప్రభుత్వ భూములు అమ్ముకున్నారు... ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టారు**
**– రైతు వేదికలో మంత్రి జూపల్లి**
**– సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన మంత్రి**

రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా, లోప రహితంగా జరిపేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. డిచ్ పల్లి మండలంలోపని మెంట్రాజ్ పల్లి, ఆర్మూర్ మండలం పెర్కిట్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోళు కేంద్రాలను మంత్రి జూపల్లి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ, తాలు, తరుగు, తేమ వంటి అంశాలపై రైతులతో మాట్లాడారు. రసీదుల పుస్తకాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్దే రసీదులను రైతులకు అందజేయాలని, దానికి అనుగుణంగా చెల్లింపులు జరపాలని వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లను మంత్రి ఆదేశించారు. రైతులకు చేసే చెల్లింపులన్నీ అత్యంత పారదర్శకంగా ఉండాలని, తరుగు, తేమ శాతం, రవాణా, కూలీ ఖర్చులలో జవాబుదారీతనం ఉండాలని, రైస్ మిల్ కు వెళ్ళిన తర్వాత తాలు, తరుగు, తేమ వంటి అంశాల పేరుతో కోత విధించవద్దని దిశానిర్దేశం చేశారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, వచ్చిన ధాన్యాన్ని కొనేందుకు ఒక క్రమ పద్ధతిని అనుసరించడంతోపాటు ప్రతి అడుగులో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా, వారు దళారుల బారిన పడి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో సీయం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజా కొనే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరుగు, తేమ శాతం పేరుతో కోతలు పెట్టి రైతులను దోపిడీ చేసిందని తెలిపారు. అలాంటి లోటుపాట్లు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు రాజకీయ లబ్ది కోసం రాద్ధాంతం చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని వెల్లడించారు. సన్నాలకు బోనస్ ఇస్తున్నామని స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవించాలి

**– అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి**
**– వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ**




జోగిపేట: సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవించాలని, అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు అన్ని రంగాల్లోనూ ముందుకెళ్లాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ గురుకుల పాఠశాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న గర్ల్స్ పదో జోనల్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు, విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు అని చెప్పారు. బాలికలు ఎందులోనూ బాలురకు తీసిపోవద్దని సూచించారు. అధైర్యం, అభద్రతకు గురికాకూడదని, నమ్మకంతో అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నారు. ఆటల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములు సహజ మని, క్రీడలను స్పోర్టీవ్‌గా తీసుకోవాలని చెప్పారు. మరోసారి ఆడి గెలిచేందుకు శక్తిని కూడదీసుకుని సాధన చేయాలన్నారు. ఇప్పుడు చదువుల్లో పడి క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యతో పాటు కల్చర్, స్పోర్ట్స్ కూడా చాలా ముఖ్యమని, ప్రతి విద్యార్థీ తమకు నచ్చిన ఆటలు ఆడాలని చెప్పారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఫిజికల్‌గా, మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారన్నారు. పోటీతత్వాన్ని అలవర్చుకోవా లన్నారు. ఒత్తిడిని తట్టుకునే శక్తిని, లీడర్‌షిప్ క్వాలిటీస్‌ను సంపాదించుకోవాలన్నారు. ప్రస్తుత రోజుల్లో జీవన విధానంలో ఇవి చాలా అవసరమ న్నారు. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. అమ్మాయిలు చదువుల్లో, ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠ్య పుస్తకాలతోపాటు చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కూడా చదవాలని సూచించారు. ప్రతి స్కూల్‌లో లైబ్రరీ ఏర్పాటు చేస్తామని, అన్ని బుక్స్ అందజేస్తామని అన్నారు. ప్రతి స్టూడెంట్ లైబ్రరీకి వెళ్లాలని, మీకు నచ్చిన పుస్తకం చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని అన్నారు. మీరు ఎదిగిన తర్వాత సమాజానికి మీ వంతు సాయం చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు.

# కేటీఆర్ అరెస్ట్ పై ఊహాగానాలు

హైదరాబాద్: వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి ఘటన రాష్ట్రంలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. కలెక్టర్ సహా అధికారులపై దాడి వెనుక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రమేయం ఉందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం రాజకీయ ప్రకంపనలకు దారి తీస్తోంది. దీంతో ఈ వ్యవహారంలో కేటీఆర్ అరెస్టు తప్పదనే టాక్ బలంగా వినిపిస్తోంది. ఈ కేసులో ఏ1గా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ని ఇప్పటికే అరెస్టు చేసి విచారించగా.. రాజకీయంగా ప్రయోజనం పొందేందుకే పథకం ప్రకారం కేటీఆర్ ఆదేశాలతో దాడి చేసినట్లు తన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు పోలీసులు వెల్లడించారు. దాడికి ముందు ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న బోగమోని సురేశ్‌తో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ 84 సార్లు ఫోన్‌లో మాట్లాడటం, పట్నం నరేందర్ కేటీఆర్‌తో రెగ్యులర్‌గా టచ్‌లో ఉండటం కీలకంగా మారింది.ఇక ప్రెస్‌మీట్‌లో సురేశ్ మా పార్టీకి చెందిన నేతనే అని కేటీఆర్ అంగీకరించడం, ఈ కేసును ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించడం ఉత్కంఠ రేపుతున్నది. విచారణ జరుపుతున్న అధికారులు దాడి వెనుక ఉన్న కుట్ర కోణంలో పక్కాగా ఆధారాలు సేకరించారని తెలుస్తోంది. దీంతో దాడి కేసులో కేటీఆర్ మెడకు ఉచ్చు బిగుస్తోందని టాక్ వినిపిస్తోంది. రాత్రే కేటీఆర్‌ను పోలీసులు అరెస్టు చేయబోతున్నారనే ప్రచారంతో హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన ఇంటికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకున్నారు. ఇవాళ తెల్లవారుజాము నుంచే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేటీఆర్ ఇంటికి వచ్చి సంఘీభావం తెలుపుతున్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఇవాళ ఉదయం కేటీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. ఈ క్రమంలో ఏం జరగబోతున్నదనే టెన్షన్ బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొంది.ఫార్ములా ఈ–రేస్ వ్యవహారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందని, ఈ కేసులో కేటీఆర్ అరెస్టు కాబోతున్నారని వారం రోజులుగా ప్రచారం జరిగింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను సైతం కలిసి విచారణకు అనుమతి కోరారు. దీంతో ఏ క్షణమైనా ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై చర్యలు తప్పవనే చర్చ జరుగింది. ఈ క్రమంలో అనూహ్యంగా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో కేటీఆర్ పేరు తెరపైకి రావడంతో ఫార్ములా ఈ–రేస్ కేసులో అరెస్టుకు బదులు ఫార్మా సిటీ భూసేకరణలో కేటీఆర్ అరెస్టు కాబోతున్నారా? అనే చర్చ నడుస్తోంది.కేటీఆర్ అరెస్టు తప్పదంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (ఐఅఫ్‌ీ) ఇప్పటి వరకు స్పందించకపోవడం గమనార్హం. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత అరెస్ట్ అయితే దాదాపు నెల రోజుల తర్వాత కేసీఆర్ స్పందించారు. ఇప్పుడు ఫార్ములా ఈ–రేస్, లగచర్ల ఘటనలో కేటీఆర్ అరెస్టు ప్రచారం, మరో వైపు ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు అధికారులు నోటీసులు ఇచ్చి విచారణ జరుపుతున్నా కేసీఆర్ మౌనం వీడకపోవడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

# జ్ఞాన తెలంగాణగా చేయడమే లక్ష్యం

**–రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్**
**– అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ వారోత్సవాలు**



సుల్తాన్ బజార్: రాష్ట్రాన్ని జ్ఞాన తెలంగాణగా అభివృద్ధి చేయడమే గ్రంథాలయాల లక్ష్యమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ డాక్టర్ రియాజ్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలను గురువారం హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో అధికారులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు కోటి పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో సుమారు ఆరు లక్షల పుస్తకాలు పాఠకుల సౌలభ్యం కోసం అందుబాటులో పెట్టామని వివరించారు. వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయం, అఫ్జల్‌గంజ్‌లోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాలలో పాఠకుల డిమాండ్ మేరకు అదనపు పుస్తకాలు పెడతామని చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటు పాఠకుల డిమాండ్ మేరకు అదనపు పుస్తకాలను తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో 600 గ్రంథాలయాలు ఉన్నాయని, వాటి సంఖ్యను 1000కు పెంచడానికి కృషి చేస్తామన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులను ఆహ్వానించినట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఆయా మున్సిపాలిటీల్లో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన 8 శాతం సెస్ (పన్ను) పెండింగ్‌లో ఉందని, దాన్ని సత్వరమే మంజూరు చేస్తే గ్రంథాల యాలను పటిష్టం చేసేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. జిల్లాల వారీగా ఉన్న గ్రంథాలయాల ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. జాతీయస్థాయిలో నీట్, ఐఏఎస్, ఐపీఎస్ వంటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే విద్యార్థుల సౌలభ్యం కోసం అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. వారోత్సవాల కార్యక్రమాలు ఈనెల 20 వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర గ్రంథాలయం ఉపసంచాలకులు జి.హరిశంకర్, సాహసంచాలకులు నరసింహ, అఫ్జల్‌గంజ్ రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం చీఫ్ లైబ్రేరియన్ పీజీవి రాణి, గెజిటెడ్ లైబ్రరీ అపర్ణ, గ్రేడ్ వన్ ఆఫీసర్ కేసరి హనుమాన్, గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఎస్ఐ, కానిస్టేబుల్

**– స్టేషన్ బెయిల్ కోసం రూ.10 వేల లంచం**




లింగంపేట్: స్టేషన్ బెయిల్ కోసం రూ.10 వేల లంచం తీసుకుంటుండగా.. లింగంపేట్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌ను, కానిస్టేబుల్ రామస్వామిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ నిజామాబాద్ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తిపై గతంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్ఐ అరుణ్‌కుమార్, కానిస్టేబుల్ రామస్వామి డబ్బులు డిమాండ్ చేశారు. అందుకు ఇష్టపడని బాధితుడు.. ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి పోలీస్ స్టేషన్లో రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు వారిద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితులను హైదరాబాద్ నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు నగేష్, వేణు కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో రైల్వే లైన్ పునరుద్ధరణ....

కరీంనగర్: పెద్దపల్లి–రామగుండం రైల్వే లైన్‌ను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి రైళ్ళ రాకపోకలు పునరుద్ధరించడంలో రైల్వే సిబ్బంది విజయం సాధించారు. మంగళవారం రాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో మూడు లైన్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాఘవపూర్ కన్నాల మధ్య మంగళవారం రాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. 12 బోగీలు ఒకదానిపై మరొకటి ఎక్కి భీభత్సంగా మారాయి. ప్రమాద తీవ్రతకు చైన్నై డిల్లీ ప్రధాన రైలు మార్గంలో మూడు లైన్ లు ధ్వంసమయ్యాయి. వంద మీటర్ల వరకు పట్టాలు విరిగి చెల్లాచెదురుగాపడ్డాయి.విద్యుత్ పోల్స్ విరిగి పవర్ సప్లై కి అంతరాయం ఏర్పడింది. గూడ్స్ ప్రమాదం తో కాజీపేట బల్లార్షా మధ్య రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడి ఎక్కడిక్కడే రైళ్ళు నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైల్వేకు భారీగా నష్టం వాటిల్లింది. రాత్రికి రాత్రే రైల్వే అధికారులు, సిబ్బంది ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని మరమ్మతు పనులు చేపట్టారు.గూడ్స్ రైలు పట్టాలు తప్పి కాజీపేట బల్లార్షా మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో రైల్వే శాఖ వాయువేగంతో మరమ్మతు పనులు చేపట్టింది. వెయ్యి మంది సిబ్బంది 24 గంటలు అవిశ్రాంతంగా పనిచేసి ధ్వంసమైన 12 బోగీలను, విద్యుత్ స్థంభాలను భారీ క్రేన్లు, జేసీబీల సాయంతో తొలగించారు.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్...ఘటన స్థలం వద్దనే ఉండి పనులు పర్యవేక్షించారు. చూస్తుండగానే వంద మీటర్లు కొత్తగా రైల్వే ట్రాక్ ఏర్పాటు చేశారు. బుదవారం రాత్రి 8 గంటలకు గూడ్స్ రైలుతో పెద్దపల్లి నుంచి రామగుండం వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రస్తుతం ఒక ట్రాక్ వినియోగంలోకి రాగా,ధ్వంసమైన మిగతా రెండు లైన్ లను శరవేగంగా మరమ్మత్తు చేస్తున్నారు. గురువారం ఉదయం వరకు పూర్తి చేసి రైళ్ళను నడిపేందుకు రైల్వే అధికారులు సిద్ధమయ్యారు.శరవేగంగా మరమ్మత్తు చేసిన రైల్ మార్గంలో గూడ్స్ రైలు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించారు. సికింద్రాబాద్ నుంచి జమ్ముతావికి ఈ మార్గంలో వన్ వే లో ప్రత్యేక రైలు నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. రాత్రి 9గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాజీపేటకు రాత్రి 11 గంటలకు చేరుతుందని ప్రకటించారు. అర్ధరాత్రి 12గంటలకు పెద్దపల్లి చేరుకొనే విధంగా షెడ్యూల్ చేశారు. మంచిర్యాల, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్షా, న్యూఢిల్లీ మీదుగా శుక్రవారం సాయంత్రం ఏడున్నర గంటలకు జమ్ముతావికి చేరుతుందని రైల్వే శాఖ ప్రకటించింది.రైల్వే అధికారులను పరుగులు పెట్టించిన గూడ్స్ రైలు ప్రమాదానికి ఓవర్ లోడ్ కారణమని భావిస్తున్నారు. బళ్లారి నుంచి ఘజియాబాద్ కు ఐరన్ లోడ్ తో వెళ్తున్న 44 బోగీల గూడ్స్ లింక్ ఊడిపోయి రాఘవపూర్ కన్నాల మధ్య పట్టాలు తప్పింది. రైలు ఇంజన్, గార్డ్ వ్యాగన్ సేఫ్ గా ఉన్నాయి. 12 బోగీలు ఒకదానిపై మరొకటి ఎక్కాయి. ప్రమాద తీవ్రతను బట్టి ఓవర్ లోడ్ తో ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ప్రమాదానికి కారణాలను స్పష్టంగా అధికారులు చెప్పడం లేదు.గూడ్స్ ప్రమాదంతో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ప్రాణనష్టం లేకపోయినప్పటికీ ప్రమాద తీవ్రతను బట్టి చూస్తే ప్యాసింజర్ రైలు అయితే ఏ విధంగా ఉంటుందోనని ఊహించుకోవడానికే భయం వేస్తుంది. ప్రమాదంపై కేంద్ర రైలు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విచారణకు ఆదేశించారు. ఓ వైపు విచారణ నిర్వహిస్తూనే మరో వైపు ధ్వంసమైన ట్రాక్ పనులు శరవేగంగా పూర్తి చేశారు.కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రమాదం పై ఆరా తీసి అధికారులను అప్రమత్తం చేశారు. పనులు వేగవంతంగా చేపట్టి ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు.

# తెలంగాణలో పెరిగిన చలి

అదిలాబాద్: తెలంగాణలో చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. వర్షాకాలం పూర్తై చలికాలంలోకి అడుగుపెట్టగానే ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. గత పది రోజులుగా రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగిపోయింది. పలు జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల దిగువకు పడిపోయినట్టు వాతావరణ శాఖ చెబుతోంది. ఉత్తర, ఈశాన్య దిశ నుండి గాలులు వీస్తున్న కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు వెల్లడించారు. చలితో పాటూ భారీగా పొగమంచు ఉండటంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు.ఈ నేపథ్యంలో వాహనదారులు నెమ్మదిగా చూసుకుంటూ వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. ఇక నిన్న అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు చల్లటి గాలులు వీచాయి. పగటిపూట సైతం కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణంగా నమోదయ్యాయని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో 14.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉంటున్నాయి. హైదరాబాద్ లోనూ ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. ఇక్కడ ఉదయం ఎండకొడుతూ పొడి వాతావరణం కనిపించగా రాత్రి తరవాత ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. చలితీవ్రత పెరగడంతో రాత్రిపూట ప్రజలు బయట తిరగడం మానేశారు. మరోవైపు నేడు, రేపు కొన్ని జిల్లాలలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది

# ఓరుగల్లులో మరో ఐదు మున్సిపాలిటీలు

వరంగల్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. గ్రేటర్ వరంగల్ తో పాటు ఉమ్మడి జిల్లాలో 9 మున్సిపాలిటీలు ఉండగా..త్వరలో మరో ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు చేసేందుకు పురపాలక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా మున్సిపాలిటీల ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది మున్సిపాలిటీలు ఉండగా.. తొందర్లోనే మరో ఐదు మేజర్ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు అడుగులు పడుతున్నాయి. కొద్దిరోజుల కిందట ప్రతిపాదిత మున్సిపాలిటీలు, విలీన గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరగగా.. ఆఫీసర్ల ప్రపోజల్స్ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ కూడా కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు వెలువరించిన అనంతరం కొత్త మున్సిపాలిటీలు మనుగడలోకి వచ్చే అవకాశం కనిపిస్తుండగా.. అందులో కొందరు విలీన గ్రామాల ప్రజలు మున్సిపాలిటీల ఏర్పాటుకు విముఖత చూపుతుండటం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదివరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉండగా.. దాంతో పాటు హనుమకొండ జిల్లాలో పరకాల, వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, నర్సంపేట, మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి, జనగామ జిల్లాలో జనగామ మున్సిపాలిటీలున్నాయి. ఇదిలాఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణికీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకు కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి ప్రపోజల్స్, ఆబ్జెక్షన్స్ తీసుకున్న మున్సిపల్ శాఖ.. ఆ తరువాత గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కూడా నిర్వహించింది. కాగా దాని ప్రకారం ఉమ్మడి జిల్లాలో కొత్తగా ఏర్పడనున్న మున్సిపాలిటీల వివరాలు ఇలా ఉన్నాయి..

హనుమకొండ జిల్లాలో..

ఆత్మకూరు మున్సిపాలిటీ.. హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా డెవలప్ చేసేందుకు అడుగులు వేస్తుండగా.. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు ఇదే మండలంలోని తిరుమలగిరి, గూడెప్పాడ్, కామారం నీరుకుళ్ల, పెంచికలపేట, దుగ్గొండి మండలంలోని కేశవాపురం గ్రామాలను విలీనం చేసి ఆత్మకూరు మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రతిపాదించారు.

వరంగల్ జిల్లాలో..

నెక్కొండ మున్సిపాలిటీ.. నెక్కొండ మండల కేంద్రంతో పాటు గుండ్రపల్లి, అమీర్ పేట, నెక్కొండ తండా, టీకే తండా

మహబూబాబాద్ జిల్లాలో..

కేసముద్రం మున్సిపాలిటీ.. కేసముద్రం టౌన్, కేసముద్రం విలేజ్, అమీనాపురం, ధనసరి గ్రామాలు

జనగామ జిల్లాలో..

స్టేషన్ ఘన్ పూర్ మున్సిపాలిటీ.. ఛాగల్లు, స్టేషన్ ఘన్పూర్, శివునిపల్లి గ్రామాలు

ములుగు జిల్లాలో..

ములుగు జిల్లా కేంద్రంగా కొనసాగుతున్నప్పటికీ ఇంతవరకు దానికి మున్సిపాలిటీగా హోదా మాత్రం దక్కలేదు. దీంతోనే ఈసారి ములుగును మున్సిపాలిటీగా మార్చేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ములుగుతో పాటు బండారుపల్లి, జీవంత రావుపల్లి గ్రామాలను కలిపి ములుగు మున్సిపాలిటీ ఏర్పాటుకు అడుగులు వేస్తోంది.

గ్రామాల్లో వ్యతిరేకత

ప్రస్తుతం పంచాయతీలుగా కొనసాగుతున్న గ్రామాలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుండగా.. విలీన గ్రామాల్లో చాలాచోట్ల ప్రజలు విలీనానికి వ్యతిరేకంగానే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల కిందట ఆత్మకూరు మున్సిపాలిటీ ఏర్పాటుకు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా.. అంతటా వ్యతిరేకంగానే అభిప్రాయాలు వ్యక్తం అయినట్లు అధికారులు తెలిపారు. ఇప్పుడు ప్రతిపాదించిన మిగతా మున్సిపాలిటీల్లో కూడా చాలా వరకు ఇదే పరిస్థితి నెలకొని ఉన్నట్లు తెలిసింది. పట్టణీకరణ వైపు అడుగులు వేస్తున్న ప్రభుత్వం.. ప్రజల అభ్యంతరాలు వ్యక్తమైన చోట ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# వరి ధాన్యం అమ్ముకునేందుకు అవస్థలు

మెదక్: తెలంగాణలో వరి ధాన్యం అమ్ముకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఐకేపీ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు చెబుతున్నా..ధాన్యం అమ్ముకోవడానికి రైతులు రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ప్రభుత్వ అధికారులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చెబుతున్నా, ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐకేపీ కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేసినా ఒక చోట లారీల కొరత, మరో చోట మిల్లుల వద్ద ధాన్యం రోజుల తరబడి దించకపోవడంతో రైతుల సమస్య మరింత పెరుగుతుంది. దీనికి తోడు అకాల వర్షాల సూచనతో రైతులు పండించిన పంటను ఎలా కాపాడుకోవాలా అని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యల మధ్య సతమతమవుతూ చేసేదేమి లేక చివరికి తక్కువ రేటుకు దళారులకు అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం రైతు ధాన్యాన్ని పండించడం కంటే, పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఎక్కువ ఇబ్బంది పడుతున్నాడు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో అధికారులు ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో అది కనపడటం లేదు. సిద్దిపేట జిల్లాలో 419 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నారు. కానీ కొనుగోలు కేంద్రాల్లో అనుకున్న స్థాయిలో కొనుగోలు జరగడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో ఎక్కువ శాతం రైతులు ప్రైవేట్ వ్యాపారులకు, మిల్లులకు అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2,548 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 59.10 కోట్లు కాగా, ఇప్పటివరకు రైతులకు రూ. 13.60 కోట్లు మాత్రమే చెల్లించింది. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 214 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 18,875మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం విలువ రూ. 43. 30 కోట్లు కాగా, రైతుల ఖాతాల్లో రూ.10. 70 కోట్లు మాత్రమే జమ చేశారుబుధవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం జాన్సీ లింగాపూర్ గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద రోడ్డుపై రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోసీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటివరకు 2 లారీల ధాన్యాన్ని మాత్రమే కొనుగొలు చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారే తప్ప కొనుగోళు జరగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు చేయాలనీ, లేని పక్షంలో రామాయంపేటలో వేల మందితో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని రైతులు హెచ్చరించారు. మరొక వైపు, తొనిగండ్ల గ్రామా రైతులు అక్కన్నపేట్ నుండి చిన్న శంకరంపేట్ రోడ్డు పై బయటినుంచి తమ నిరసన వెలిబుచ్చారు. వవరికి మద్దతు ధర రూ 2,320 నిర్ణయించగా, రైతులు రూ 1,700 నుండి రూ 2,000 కు దళారులకు అమ్ముకుంటున్నారు. మద్దతు ధర లభించకపోవడంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# 150 కోట్లు ఎక్కడా....? ప్రశ్నిస్తున్న స్థానికులు

నిజామాబాద్: తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి.. ఇద్దరు ఉద్దండులను ఓడించి. రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిలపై కాటిపల్లి అనూహ్య విజయం సాధించారు. గెలిచిన కొద్ది రోజుల పాటు దూకుడుగా ఉన్న సదరు ఎమ్మెల్యే.. కొద్ది రోజులుగా ష్.. గప్ చిప్ అంటూ మౌనం పాటిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటున్నారు. ముఖ్య నేతలు, కార్యకర్తలకు సైతం వివాదాల్లో తలదూర్చొద్దని చెబుతున్నారట. కొద్ది రోజుల వరకు ఏ పంచాయతీలు తన వద్దకు తీసుకు రావొద్దని చెప్పేశారట. ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీచేసిన కాటిపల్లి వెంకటరమనారెడ్డి ప్రచారంలో ఘనమైన హామీలు గుప్పించారు . 150 కోట్ల రూపాయల సొంత నిధులతో నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని సొంత మ్యానిఫెస్టో కూడా ప్రకటించారు. అయితే గెలిచి ఏడాది కావస్తున్నా ఆ హామీల ఊసే ఎత్తడం లేదంట. హామీల విషయమై ఓ వైపు ప్రజలు, ప్రతిపక్షాలు విమర్శలు సంధిస్తున్నా.. ఆయన మాత్రం వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తున్నారు. ఎమ్మెల్యే సైలెంట్ అవ్వడంతో ఆయన అనుచరులు కూడా ఎన్నికల హామీలపై ఏం మాట్లాడలేక పోతున్నారంట. ప్రజలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తున్నారంట.కాటిపల్లి వెంకటరమణారెడ్డి మౌనం వెనుక వ్యూహం ఉందటున్నారు ఆయన అనుచరులు.. గ్రామాల వివాదాల్లో వేలు పెడితే.. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనస్ అవుతుందని, అందుకే ఎవరూ వివాదాల జోలికి వెళ్లవద్దని చెప్తున్నారంట. త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మెజార్టీ సీట్ల పై ఆయన కన్నేశారంటున్నారు. దిగ్గజాలను ఓడించి అసెంబ్లీలో అడుగు పెట్టిన ఎమ్మెల్యే రమణారెడ్డి.. నియోజకవర్గంలో మరింత పట్టు పెంచుకోవడానికి మౌనంగా పావులు కదుపతున్నారంటున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ.. స్థానిక సంస్థల టికెట్ల ఆశావాహుల్ని గ్రౌండ వర్క్ చేసుకోవాలని సూచించారట.ఎవరు ఏం అనుకున్నా.. తన పని తాను చేసుకుపోయే కాటిపల్లి.. త్వరలో జరిగే లోకల్ బాడీ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే స్కెచ్ లు వేస్తున్నారంట. మెజార్టీ సీట్లు గెలిస్తే పార్టీలో మరింత పట్టు పెరుగుతుందని భావిస్తున్నారట. అయితే ప్రస్తుతమున్న పోటీ రాజకీయ వాతావరణంలో దూసుకుపోవాలని, ప్రత్యర్థుల తప్పులను ఎత్తిచూపితూ దూకుడు ప్రదర్శిస్తే కాని ప్రజల దృష్టి ఆకర్షించలేమని.. అలాంటిది మౌనమునిలా వ్యవహరిస్తే గెలిచేది ఎలా అని పార్టీ కేడర్ అయోమయంలో పడిందంటకాషాయ పార్టీ ఎమ్మెల్యే మౌనం అర్థం కాని ప్రజలు.. ఎందుకు గెలిపించామా? అని తలలు పట్టుకుంటున్నారట. మాజీ సీఎం కేసీఆర్ నో.. తాజా సీఎం రేవంత్ రెడ్డి నో గెలిపించుకుంటే కథ వేరేలా ఉండేదని.. ఇద్దరిలో ఎవరు గెలిచినా ప్రతిపక్ష నేత నియోజకవర్గంగానో, లేదా ముఖ్యమంత్రి నియోజవర్గంగానో ఉండేదని గొణుక్కుంటున్నారు కాటిపల్లిని గెలిపించిన కామారెడ్డి ఓటర్లు.. అయితే ఇక్కడ మరో వాదన కూడా గెలిపిస్తుంది. గట్టిగా మాట్లాడితే ప్రత్యర్థులు, ప్రజలు తాను సొంతగా ప్రకటించిన 150 కోట్ల రూపాయల మ్యానిఫెస్టో గురించి ప్రశ్నిస్తారన్న భయంతోనే ఆయన సైలెంట్ అయ్యారన్న విమర్శలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. మరి చూడాలి రానున్న నాలుగేళ్లలో ఎమ్మెల్యే వ్యవహారతీరు ఎలా ఉంటుందో?

# నల్గొండ చుట్టూ ఫోన్ ట్యాపింగ్...

నల్గొండ: ఉమ్మడి నల్గొండ జిల్లా చుట్టూ ఫోన్ ట్యాప్ కేసు దర్యాప్తు సాగుతోంది. జిల్లాకు చెందిన ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల ఎదుట నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరు కానున్నారు. భువనగిరి, కోదాడ మాజీ ఎమ్మెల్యేలకు కూడా నోటీసులు అందాయి. పదేళ్ల పాటు తెలంగాణలో అధికారంలో ఉన్న అప్పటి పాలక పక్షం, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మాజీ ఎమ్మెల్యేలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. రాష్ట్రాన్ని కుదుపు కుదిపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఇన్నాళ్లు ఇది కేవలం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందనుకున్నా.. తాజాగా, ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ కు చెందిన మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉప ఎన్నిక సమయం నుంచే ఫోన్ ట్యాపింగ్ పై నాటి బీఆర్ఎస్ పాలకులు బాగానే ఆధారపడ్డారని నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇపుడు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉమ్మడి నల్గొండ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన అభియోగాలు ఎదుర్కొంటున్న ఎస్.ఐ.బి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు గతంలో నల్గొండ ఎస్పీగా పనిచేసిన వారే. ఇదే కేసులో ప్రస్తుతం జైళ్ళోనే ఉన్న అదనపు ఎస్పీ తిరుపతన్న జిల్లాలో వివిధ స్థాయిలో సర్వీసులో పనిచేసిన వారే. వీటికి తోడు 2021 ఆఖరులో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలకు కళ్లెం వేసేందుకు ముఖ్య నాయకుల ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్న ఆరోపణల నేపథ్యం... జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య (నకిరేకల్), పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ) లకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.. జిల్లాలో మునుగోడు ఎన్నికల సమయంలో మొదలైన ట్యాపింగ్ వ్యవహారం 2023 శాసన సభ ఎన్నికల సమయంలో పూర్తి స్థాయిలో అమలైందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న అదనపు ఎస్పీ తిరుపతన్న తో నిత్యం ఫోన్ సంభాషణలు జరిపిన వారిలో గుర్తించిన మాజీ ఎమ్మెల్యేలలో తొలుత జిల్లాకు చెందిన ముగ్గురితో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే , ప్రభుత్వ మాజీ విప్ గువ్వల బాలరాజు పేరు కూడా బయటకు రావడంతో నోటీసులు ఇచ్చారు. మునుగోడు ఉప ఎన్నిక జరుగుతున్న సమయం లోనే బీజేపీ తమ ఎమ్మెల్యేల కొనుగోళ్లకు ప్లాన్ చేసిందని బీఆర్ఎస్ పసిగట్టి బీజేపీ నాయకులను ట్రాప్ చేసింది. వీరి సంభాషణలను ఫోన్ ట్యాపింగ్ ద్వారా రికార్డు చేయడంతో పాటు, ఉచ్చు పన్ని ఓ ఫాం హౌజ్ కు బీజేపీ నాయకలు, ఢిల్లీకి చెందిన మధ్యవర్తులు అక్కడకు వచ్చేలా చేసి రికార్డు చేసి పోలీసు దాడులు చేయించింది. మునుగోడు ఉప ఎన్నిక రావడానికి ప్రధాన కారణం బీజేపీ అన్న కారణంతో , బీజేపీ దూకుడుకు ఆ ఎన్నికల్లో బ్రేక్ వేసేందుకు ప్లాన్ చేసింది. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రాజీనామా చేయించడం ద్వారా ఉప ఎన్నికకు బీజేపీ పథక రచన చేసింది. అప్పటికే తెలంగాణలో జరిగిన హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపీ, మునుగోడు ఉప ఎన్నికల్లో కూడా గెలవడం ద్వారా, కొందరు ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పు పోవడం ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలను కుంది. ఈ కారణంగానే ఒక వైపు బీజేపీ ప్లాన్ తిప్పికొట్టి ఆ పార్టీని డిఫెన్స్ లో పడేసేలా ఫాం హౌజ్ ఆపరేషన్ అమలు చేసింది. మునుగోడు లో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ లను అడ్డుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఆ పార్టీ నేతల కదలికలపై నిఘా పెట్టింది. తెలంగాణలో కాంగ్రెస్ కు మంచి పట్టున్న జిల్లాల్లో నల్గొండ ముఖ్యమైంది. తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో కూడా ఆ పార్టీ తన మిత్రపక్షం సీపీఐతో కలిపి 6 స్థానాలు, అంటే సగం నియోజకవర్గాలు దక్కించుకుంది. 2018 ఎన్నికల్లో సైతం 3 చోట్ల గెలిచి సత్తా చాటడందో పాటు ఉమ్మడి జిల్లాల్లోని రెండు లోక్ సభా నియోజకవర్గాలనూ కైవసం చేసుకుంది. దీంతో 2023 ఎన్నికల్లో ఆ పార్టీని అడ్డుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ పై ఎక్కువగా ఆధారపడినట్టు కనిపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదనపు ఎస్పీ తిరుపతన్నతో నిత్యం టచ్ లో ఉండి ప్లాన్ అమలు చేసిన వారిలో ఇపుడు ముగ్గురు ఎమ్మెల్యేల పేర్లు మాత్రమే బయటకు వచ్చాయి. ఆయన తన ఫోన్లోని సమాచారాన్ని అంతా డిలెట్ చేసినా.. పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్ లో ఆయన ఫోన్ నుంచి తిరిగి సమాచారాన్ని రాబట్టారు. దీంతో ఈ ముగ్గురు మాజీ ఎమ్మెల్యేల సంభాషణల విషయం బయటకు వచ్చిందంటున్నారు. ప్రతిపక్ష నేతల కదలికలను గమనించడం, విపక్ష పార్టీల అభ్యర్థుల డబ్బు రవాణాను బ్రేక్ చేయడం, తమ డబ్బులను గ్రామ స్థాయి వరకు ఎలాంటి తనిఖీలు, ఇబ్బందుల్లేకుండా పంపిణీ చేసుకోవడం వంటి పనులను జిల్లా బీఆర్ఎస్ కు చెందిన కొందరు నాయకులు పూర్తి చేశారని విధితమవుతోంది. అయితే, ఫోన్ ట్యాపింగ్ కేసు ఈ ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలకే పరిమితం అవుతుందా..? ఇంకా సంఖ్య పెరిగే అవకాశం ఉందా..? అన్న ప్రశ్నలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# విజేతలను ఆదర్శంగా తీసుకోవాలి

**కలెక్టర్ మను చౌదరి**

సిద్దిపేట: విజేతలను ఆదర్శంగా తీసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి విజయాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి యువత కు సూచించారు. సిద్దిపేట గ్రంథాలయం లో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ హాజరై కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి జిల్లాలో గ్రంథాలయల ద్వారా చదువుకోవడం వలన యువత సాధించిన ఉద్యోగాల గురించి తెలియజేసి దుబ్బాక, మిరుదొడ్డి నుండి కాంపిటేషన్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవడానికి సిద్దిపేట గ్రంథాలయానికి రోజు రావడానికి యువతకు ఇబ్బంది కలుగుతుందని అక్కడి లైబ్రరీలో సౌకర్యాలు పెంచాలని, సిద్దిపేట లైబ్రెరీలో రీడర్స్ కోసం అదనపు గది,టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మించాలని, పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జీవితంలో గోల్ పెద్దగా పెట్టుకుని ప్రణాళిక బద్దంగా ప్రతిరోజూ చదివితే ఉన్నంతస్థానానికి ఎదుగుతారని అన్నారు. బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ లాంటి కష్టపడి చదువుకొని సమాజానికి ఉపయోగపడేల ఉన్నంతంగా ఎదిగిన వారిని ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. టిజీపిఎస్సి గ్రూప్ 2 మరియు 3 పోస్ట్ లతో పాటు అన్ని ప్రభుత్వ ఎగ్జామ్స్ చక్కగా ప్రిపేర్ ఆయి రాయాలన్నారు. యుపిఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష కోసం తాను ఎలా చదివి మొదటిసారే ఎలా విజయం సాధించింది తెలిపి సివిల్ సర్వీస్ మూడు విడుతల పరీక్ష కోసం ఏయే బుక్స్ చదువలో, ఎలా ప్రిపేర్ కావాలో మోటివేషన్ చేశారు. అలాగే విద్యార్ధులకు ఇబ్బంది కలుగకుండా లైబ్రరీ లో అవుసరమైన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, గ్రంథాలయ అధికారులు, రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసం నుంచి ఖాతాదారున్ని రక్షించిన ఎస్‌బీఐ

**- రూ.4.20 లక్షల బదిలీ నిలుపుదల**

**- మహబూబ్‌నగర్‌లో ఘటన**



హైదరాబాద్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) సిబ్బంది సైబర్ నేరగాడి నుంచి తమ ఖాతాదారున్ని చాకచక్యంగా బయటపడేశారు. మహబూబ్‌నగర్ క్లాక్ టవర్ శాఖలో డిజిటల్ అరెస్ట్‌కు గురైన ఖాతాదారున్ని ఆ బ్రాంచ్ సీనియర్ అసోసియేట్ ఎం అనిత కాపాడారు. ఎస్‌బిఐ మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ ఎజిఎం జి రామక్రిష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 11 గంటలకు ఓ ఖాతాదారు వచ్చి తన ఖాతాలోంచి రూ.4.20 లక్షలు ఆర్‌టిజిఎస్ ద్వారా ఇతరులకు బదిలీ చేయాలని కోరారు. ఆందోళనగా ఉన్న ఖాతాదారున్ని అనుమానంతో అనిత ఎందుకోసమని అడగ్గా.. సమాధానం చెప్పలేక తడబడ్డారు. ఆయన్ను వెంటనే ఆ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శుష్మ ఇండ్ల వద్దకు తీసుకెళ్లారు. భయాందోళనలో ఉన్న కస్టమర్‌ను కూర్చోమని.. ప్రశాంతంగా ఉండాలని కోరారు. కస్టమర్ సరిగ్గా మాట్లాడలేక తన చొక్కా జేబులో ఉంచిన మొబైల్ వైపు చూపుతు సంకేతాలు ఇచ్చారు. దాంతో ఈ లావాదేవీలో ఏదో తప్పు జరుగుతోందని చీఫ్ మేనేజర్ గుర్తించి.. విచారణలో కస్టమర్ డిజిటల్ అరెస్ట్ స్కామ్ (వాట్సాప్ వీడియో ద్వారా) బాధితుడని స్పష్టమయ్యింది. కెవైసి డాక్యుమెంట్లను సమర్పించాలని మేనేజర్ వినియోగదారుడికి సూచించారు. ఇంతలో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం.. వారు 10 నిమిషాల్లోనే రావడంతో మోసపూరిత లావాదేవీ నుంచి తమ ఖాతాదారున్ని రక్షించారు. దీంతో తాను కష్టపడి సంపాదించిన డబ్బును ఆదా చేసిన బ్యాంక్ సిబ్బందికి ఖాతాదారుడు ధన్యవాదాలు తెలిపారు. అనుమానస్పద లావాదేవీలు, మోసం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్‌బిఐ వర్గాలు తెలిపాయి.

# రాజకీయ లక్ష్యాల కోసం భౌతికదాడులు దుర్మార్గం

**- ఉద్యోగులపై దాడి చేసిన వారిని శిక్షించాలి : ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ శ్రీనివాసరావు**

హైదరాబాద్: ప్రజలకు సేవ చేసే ఉద్యోగులపై దాడులకు పాల్పడటం దుర్మార్గమని తెలంగాణ ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. రాజకీయ లక్ష్యాల కోసం ఉద్యోగులపై భౌతికదాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులు, సిబ్బంది మీద జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ తెలంగాణ ఉద్యోగ జేఏసీ, ట్రెసా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంలో భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన జిల్లాలో ఒకటైన వికారాబాద్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలును కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తే భౌతిక దాడులకు దిగటం ప్రజలకు, యువతను అభివృద్ధికి దూరం చేసే ప్రయత్నమని అన్నారు. దాడికి పాల్పడిన వారిపైనే కాకుండా తెరవెనుక ఉండి రెచ్చగొట్టిన వారు ఎంతటి స్థాయిలో ఉన్నా వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో ఉద్యోగ జేఏసీ కోచైర్మెన్ వంగ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరళ్లు ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, నాయకులు చంద్రమోహన్, కస్తూరి వెంకటేశ్వర్లు, బి శ్యామ్, గౌతంకుమార్, పి మధుసూదన్‌రెడ్డి, గోల్కొండ సతీశ్, ముత్యాల సత్యనారాయణగౌడ్, జి జ్ఞానేశ్వర్, కృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ఎంజులారెడ్డి, సుజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# సుడా మాస్టర్ ప్లాన్ పై సమావేశం

కరీంనగర్: జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో ఉన్న సుడా శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్, కార్యాలయంలో 2041 సంవత్సరం వరకు పెరిగే జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించే మాస్టర్ ప్లాన్ తయారీ పై స్టేక్ హోల్డర్స్ మీటింగ్ నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ స్థానిక సంస్థలు, నగరపాలిక కమిషనర్ చాహత్ వాజ్ పేయి, సీపీఓ కోటేశ్వరరావు, డీటీ సీపీఓ ఆంజనేయులు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీడీఎఫ్ కన్సల్టెన్సీ న్యూఢిల్లీ వారు 2041-మాస్టర్ ప్లాన్ పై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై మార్పులు, చేర్పులకు వివిధ శాఖల నుంచి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. తుది మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్ , ఇండస్ట్రియల్ జోన్ల విభజన, నేషనల్ హైవే, జాతీయ రహదారి తదితర అంశాలపై చర్చించారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. సూడా చైర్మన్ మాట్లాడుతూ కరీంనగర్ నగరం రోజు రోజుకు విస్తరిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్పొరేషన్ నుంచి గ్రేటర్ కరీంనగర్ దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. జనాభా పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో 2041 వరకు అమలు చేసేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సుడా పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కొత్తపల్లి మున్సిపాలిటీ ఉండగా. ఇప్పుడు కొత్తగా హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీలు, 147 గ్రామాలు వస్తాయన్నారు. దీనిపై త్వరలో పబ్లిక్ రిప్రజెంటివ్స్ తో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కొత్తపల్లి, కరీంనగర్ మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈకి భారీగా తగ్గిన దరఖాస్తులు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక విద్యా సంస్థల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్ 2025కు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే ఆన్లైన్ దరఖాస్తుల్లో పలు ఇబ్బందులు తలెత్తుతుండటంతో తొలి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది మాత్రం తొలి రెండు వారాల్లో దేశ వ్యాప్తంగా దాదాపు 12.21 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం విశేషం. ఈసారి దరఖాస్తు ప్రక్రియ అక్టోబరు 28 నుంచే ప్రారంభమైంది. నవంబరు 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. నవంబర్ 22వ తేదీ రాత్రి 11.50 గంటలల్లోగా ఫీజు చెల్లించేందుకు గడువుగా నిర్ణయించారు. జనవరి మొదటి వారంలో పరీక్ష కేంద్రాలను కేటాయించి, పరీక్షకు 3 రోజులు ముందుగా ఎన్టీఏ వెబ్సైట్లో అడ్మిట్ కార్డులు విడుదల చేస్తుంది.అయితే 2025 సంవత్సరానికి నిర్వహిస్తున్న తొలివిడత జేఈఈ మెయిన్ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుపై పేరులో తేడాలు ఉండటాన్ని ఎన్టీయే సమస్యగా లేవనెత్తుతుంది. అలాగే రిజర్వేషన్ కేటగిరీలోని ఈడబ్ల్యూఎస్, ఓబీసీ నాన్ క్రీమీలేయర్ విద్యార్థులు ఆయా సర్టిఫికెట్లు పొందాలని నిబంధన షరతు విధించింది. ఇలాంటి ఎన్నో వివరాలు ఈసారి కొత్తగా నమోదు చేయాల్సి ఉండటంతో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దరఖాస్తు గడువుకు మరో 10 రోజులు మాత్రమే గడువు ఉండటంతో.. భారీగా దరఖాస్తులు అందే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.జనవరి 22 నుంచి 31వ తేదీ వరకు జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షలు జరుగుతాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటలకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోజుకు రెండు షిఫ్టుల చొప్పున ఆన్లైన్ విధానంలో ఈ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 12వ తేదీన తుది ఫలితాలు వెల్లడిస్తారు. ఇంగ్లిష్, హిందీతోపాటు జేఈఈ మెయిన్స్ పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు ఏప్రిల్ 1 నుంచి జరగనున్నాయి

# సర్కార్ నిర్లక్ష్యంతో దళారుల పాలయిన ధాన్యం

మునుగోడు: నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. హరీష్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయింది. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదని అన్నారు. రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్ల కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైంది. ముఖ్యమంత్రికి ఈ మధ్య మద్యం అమ్మకంపై ప్రేమ ఎక్కువైంది. వడ్లు కొనకపోతే అధికారులను మిల్లర్లను ఎందుకు కొనట్లేదని అడగడం లేదు కానీ. మందు తక్కువ అమ్మిన ఎక్సైజ్ అధికారులకు మెమోలు ఇస్తున్నారు. మందు అమ్మకాల టార్గెట్ పెట్టి జనాలకు మందు ఎక్కువ తాగించి ఆదాయం పెంచాలని ఒత్తిడి చేస్తూ మెమోలిస్తూ ట్రాన్స్ఫర్లు చేస్తున్నారు. 25 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లకు మెమో జారీ చేశారు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణ చేయాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ప్రజల ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మద్యాన్ని ఏరులై పారిస్తామని కంకణం కట్టుకున్నాడు.తెలంగాణలో ఆడబిడ్డలకు 2500 రూపాయలు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చావు కానీ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేసి మహిళల పుస్తెల్లు తెంపుతున్నావ్. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణమిస్తామని చెప్పి మోసం చేసావ్. వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మహిళలకు అందజేయడం లేదు. భర్తలకు మద్యం తాగించి ఇల్లు గుల్ల చేయాలని చూసి మహిళలను ఇబ్బంది పెడుతున్నావ్. ముఖ్యమంత్రి ప్రజల గురించి కాకుండా పైసల గురించి మాత్రమే ఆలోచిస్తున్నాడు. రైతులకు పెట్టుబడి సాయం అందిందా లేదా రుణమాఫీ జరిగిందా లేదా సకాలంలో బోనస్ అందించారా లేదా, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశారా లేదా అనే సోది లేదని అన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని ప్రభుత్వం ప్రకటించింది కానీ ప్రభుత్వ పరిస్థితి చూస్తుంటే 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా కొనే పరిస్థితి లేదు. పక్క రాష్ట్రం నుంచి దళారుల వచ్చి తెలంగాణలో రైతుల వద్ద తక్కువ రేటుకు ధాన్యాన్ని కొంటున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టు పెట్టి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మోసం చేసావ్. రేవంత్ రెడ్డి రాజ్యంలో రైతులు దుఃఖపడుతున్నాడు. ధాన్యం కొనుగోలులోనే కాదు పత్తి కొనుగోలు విషయంలోనూ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 15000 రూపాయల రైతుబంధు రైతులకు ఇవ్వాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాయని అన్నారు.

# రహదారి ప్రమాధాల నివారణకు చర్యలు

**జయశంకర్ భూపాలపల్లి**

రహదారి ప్రమాదాలు నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయంలో రహదారి ప్రమాదాలు నివారణ చర్యలపై పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుండి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. సింగరేణి, కెటిపిపి మరియు ఇసుక రవాణా చేయు వాహనాలు అధికతోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన భాద్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రహదారి భద్రతా చర్యలకు సహకరించడంతో వేగ నియంత్రణ చర్యలు పాటించాలని ఆయన సూచించారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని చెట్లు కొమ్మలు తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లు కు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాలు రహదారుల వెంబడి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. లోవర్ లోడ్ వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమా దాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు.పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని,కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయను న్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టిజి ఎండిసి అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, పోలీస్, రవాణా అధికారులు బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రహదారు ల. మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టీఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, మరియు కుల సమగ్ర సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చిట్యాల మండలం, నైనిపాక బీసీ కాలనీలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఫారంను పరిశీలించారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా తావు లేకుండా కుటుంబాల సమగ్ర సమాచారం నమోదులు చేయాలని సూచించారు. ఈ గ్రామ పరిధిలో 790 గృహాలున్నాయని, వీటిని 5 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు ఐదుగురు సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు కనీసం 20 ఇండ్లకు తగ్గకుండా సర్వే చేయాలని సూచించడమేకాక, సర్వేలో వేగాన్ని పెంచాలని సూచించారు. సర్వే మెటీరియల్ను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. సర్వే డేటా ఎంట్రీ కోసం ఆపరేటర్లను నియమించాల్సిందిగా ఆయన సూచించారు. సర్వే ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ కార్యదర్శి విష్ణు వర్ధన్ ను అభినందించారు. ఇదే ఉత్సాహంతో కేటాయించిన అన్ని ఇండ్లను పకడ్బందీగా సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ హేమ, ఎంపీడీవో జయశ్రీ,ఎంపీఓ రామకృష్ణ,కార్యదర్శి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక అసత్యప్రచారం

**– మీడియా సమావేశం లో కౌన్సిలర్ గాదె మాధవి**



పెద్దపల్లి: రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం బాధాకరమని పెద్దపల్లి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ గాదె మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. తన నివాసంలో భర్త గాదె మోహన క్రిష్ణారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమకు చెందిన విలువైన 28గజాల భూమిని మరిదికి 2018లో దానంగా ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. తదనంతరం తమ అవసరాల నిమిత్తం ఈ భూమిని లీజుకు తీసుకొని ప్రతీనెల కిరాయి చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ భూమిలో వేసిన తడకల షెడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడంతో తమ మరిది అనుమతి తీసుకొని టీ స్టాల్ కంటెయినర్ పెట్టడానికి ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. కాగా కొంతమంది వ్యక్తులు తనమరిది కుటుంబానికి లేనిపోని అనుమానాలు సృష్టించి తమ మధ్య గొడవలు పెట్టించి, కంటెయినరును తొలగించారని పేర్కొన్నారు. తాము దానంగా ఇచ్చిన భూమిని మళ్ళీ కబ్జా చేసుకునే అవసరం తమకులేదని స్పష్టం చేశారు. తమను రాజకీయంగా ఎదురుకోలేక సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి, చంపుతామని బెదిరింపులకు గురిచేసి, కిరాయి అగ్రిమెంటును ధిక్కరించినందుకు పెద్దపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా రెండు కేసులు నమోదు చేసినట్లు మాధవి తెలిపారు. తన మరిది గాదె చంద్రశేఖర్, మరిది మూడవ భార్య గాదె సుష్మ, మరో ముగ్గురిపై కేసు నమోదయ్యిందని తెలిపారు. త్వరలో పరువునష్టం దావా వేయనున్నట్లు వివరించారు. సుష్మ కుటుంబ సభ్యుల నుండి తమకు ప్రాణహాని ఉందని, అనుమానస్పదంగా కొంతమంది వ్యక్తులు తమ ఇంటి పరిసరాల్లో సంచరిస్తున్నారని ఆమె భయాందోళన వ్యక్తం చేశారు.

# వైద్యాశాఖ అధికారులు సమయపాలన పాటించాలి.



జయశంకర్ భూపాలపల్లి: వైద్యశాఖ అన్ని విభాగాల సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులతో కలిసి ఆరోగ్య శాఖ సిబ్బంది సమయపాలన, బయో మెట్రిక్ హాజరు, వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు తప్పనిసరిగా గూగుల్ టైం పాండ్ ఫోటోలను గ్రూపులో పెట్టాలని, వాటిని పరిశీలన చేస్తామని తెలిపారు. వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్లో నమోదు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులల్లో ప్రసవాలు. జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. తల్లికి.కడుపుకోత మంచిది కాదని తప్పని సరి పరిస్థితుల్లో మాత్రమే ఆపరేషన్స్ చేయాలన్నారు. ఐఎమ్ఆర్, ఎంఎంఆర్ రేటును తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించేందుకు, క్షయ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ సి డి, డయాబెటిస్, హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాలియేటివ్ కేర్ లో చికిత్స పొందుతున్న పేషెంట్స్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు. 104, 108 సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్, జి జి హెచ్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, మెడికల్ కాలేజ్ సూపరిండెంట్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ పార్టీ.... ప్రాంతీయమా... జాతీయమా...

హైదరాబాద్: ఢిల్లీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన తాజా వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీ మనుగడపై మరోసారి పార్టీ శ్రేణులను గందరగోళంలో పడేశాయి. కేటీఆర్ ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు మాత్రమే ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మహారాష్ట్ర ప్రజలారా బీజేపీ, కాంగ్రెస్ కు ఓటు వేయకండి..ప్రాంతీయ పార్టీలకే ఓటు వేయండని కోరారు. ప్రాంతీయ పార్టీలను బలోపేతం చేయండని, బీజేపీని ఆపే దమ్ము కాంగ్రెస్ కు లేదని వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్, బెంగాల్ లో బీజేపీని నిలువరించింది ప్రాంతీయ పార్టీలే నంటూ చెప్పుకొచ్చారు. అయితే తాను వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఆ పార్టీ అధినేత కేసీఆర్ జాతీయ పార్టీగా మార్చిన సంగతి కేటీఆర్ విస్మరించరా లేక ప్రాంతీయ పార్టీ వాదమే బీఆర్ఎస్ ను తిరిగి బలపేతం చేస్తుందన్న వ్యూహంతో మాట్లాడుతున్నారా అన్న గందరగోళంపార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.ఇది ఇలా ఉండగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా కేసీఆర్ 2001, ఏప్రిల్ 27న హైదరాబాద్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించారు. దేశంలో గుణాత్మక మార్పు తీసుకోస్తామంటూ 2022 అక్టోబరు 5న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి సర్వసభ్య సమావేశంలో పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ తీర్మానించారు. 2022 డిసెంబరు 22న తెలంగాణ శాసనసభ, తెలంగాణ శాసనమండలిలో తెలంగాణ రాష్ట్ర సమితి ను భారత్ రాష్ట్ర సమితి గా మారుస్తూ బులెటిన్ జారీ చేసింది. 2023 జనవరి 2న అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ తన స్థానిక విభాగాన్ని సృష్టించింది. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పోటీ చేసింది. పలువురు జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులతో ఖమ్మంలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు తెస్తామని, భూకంపం పుట్టిస్తామంటు కేసీఆర్ గర్జించారు. పార్టీ మార్పు తర్వాతా మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తొలి విజయం సాధిం చింది. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఊహించని విధంగా ప్రతిపక్ష పార్టీగా అవతరిం చింది. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క స్థానం గెలవకపోగా, పలుచోట్ల మూడో స్థానానికి పరిమిత మైంది. ఈ ప్రభావంతో పొరుగు రాష్ట్రాల్లో విస్తరణపై కేసీఆర్ ప్రస్తుతం ఆసక్తి చూపడం లేదు.గతంలో అధికారంలో ఉండగా కేసీఆర్ కలిసిన... లేక ఆయనను కలిసిన ఇతర రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకు లలో ఒక్కరు కూడా అధికారం పోయాక ఆయనదరికి రాలేదు. దీంతో జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ ఒంటరిగా మిగిలారు. అటు పార్టీ శ్రేణులు, నాయకులు కూడా తమకి బీఆర్ఎస్ పేరు కలిసి రాలేదని.. పార్టీ పేరును తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**